RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 289 | మంగళవారం 20 - 05 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

## పాలన చేతకాదన్నారు.. ఇప్పుడేమైంది?

- పాలమూరు ప్రజలు కట్టిన ప్రాజెక్టులు నేడు దేశానికి వెన్నెముకగా ఉన్నాయి
- పాలమూరు బిడ్డనని చెప్పుకోవడం నాకెంతో గర్వకారణం
- "ఇందిర సౌర గిరి జల వికాసం" పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సన్నాలకు కూడా బోనస్ ఇచ్చి రైతులను ప్రోత్సహించిన ప్రభుత్వం తమది
- పన్నుల సేకరణలో కూడా తెలంగాణ ప్రథమ స్థానం



సన్నాలకు కూడా బోనస్ ఇచ్చి రైతులను ప్రోత్సహించిన ప్రభుత్వం తమదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇవాళ నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో "ఇందిర సౌర గిరి జల వికాసం" పథకాన్ని ప్రారంభించిన రేవంత్ రెడ్డి అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. "పాలమూరు బిడ్డనని చెప్పుకోవడం నాకెంతో గర్వకారణం. పాలమూరు వాసులకు పాలన చేతకాదన్నారు. ఇప్పుడు పన్నుల సేకరణలో కూడా తెలంగాణ ప్రథమ స్థానంలో - మిగతా 2 లో

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వజ్రం లాంటోడు



- దేశంలోనే గొప్ప కార్యక్రమం "ఇందిర సౌర గిరి జల వికాసం పథకం"
- ముఖ్యమంత్రి రేవంత్ హృదయ అంతరాల్లోంచి ఈ పథకం ఉద్భవించం
- ప్రభుత్వంలో భాగం అవ్వడం వల్ల నా జన్మ ధన్యమైందని ఎమోషనల్
- అటవీ సంపద ఫలాలు పూర్తిగా గిరిజనులకే దక్కాలి
- ఉప ముఖ్యమంత్రి భట్టి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఇందిర సౌర గిరి జల వికాసం పథకాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా మన్ననూరు ఐటీడీఏ పరిధిలోని అమ్రాబాద్ మండలం మాచారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. దేశంలోనే గొప్ప కార్యక్రమం "ఇందిర సౌర గిరి జల వికాసం పథకం" అని అన్నారు. జల్, జంగల్, జమీన్, భూమి కోసం, భుక్తి కోసం పోరాటం వంటి

## రైల్వే శాఖ కొత్త యాప్ 'స్వరైల్'




- దాదాపు అన్ని రైల్వే సేవలు ఒకే యాప్‌లో
- ఆధునిక ఇంటర్‌ఫేస్‌తో సులభ వినియోగం
- టికెట్ బుకింగ్, పీఎన్ఆర్, ఫుడ్ ఆర్డర్ సౌకర్యం
- లగేజీ పంపేందుకు 'లార్జ్ c షిప్‌మెంట్' ప్రత్యేక ఫీచర్
- ప్రస్తుతం గూగుల్, ఆపిల్ స్టోర్‌లలో బీటా వెర్షన్ అందుబాటులో!

## బంగాళాఖాతంలో శక్తి తుపాను




- ఏపీ, తెలంగాణకు బిగ్ వెదర్ అలర్ట్
- వారంరోజుల పాటు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు
- వాతావరణ శాఖ అంచనా
- దక్షిణ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తమిళనాడు నుంచి ఆంధ్రప్రదేశ్ వైపు

## భారత్ ఎన్ని విమానాలు కోల్పోయింది... దేశానికి నిజం తెలియాలి

- జైశంకర్ మౌనంపై రాహుల్ ప్రశ్నలు
- 'ఆపరేషన్ సిందూర్' వ్యవహారంపై రాహుల్ ప్రశ్నల వర్షం
- జైశంకర్ పై మరోసారి విమర్శలు
- ఇది తప్పిదం కాదు నేరం
- రాహుల్ వ్యాఖ్యలకు మాణకం ఠాగూర్ మద్దతు



'ఆపరేషన్ సిందూర్' వివరాల బహిర్గతంపై కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు. 'ఆపరేషన్ సింధూర్' సమయంలో భారత వైమానిక దళం ఎన్ని విమానాలను కోల్పోయిందో చెప్పాలని డిమాండ్ చేశారు. జైశంకర్ ఈ విషయంపై మౌనంగా ఉన్నారని ఆరోపిస్తూ పలు ప్రశ్నలు సంధించారు. "విదేశాంగ మంత్రి జైశంకర్ వహించడం కేవలం సమాచారాన్ని వెల్లడించకపోవడం మాత్రమే కాదు. అదొక విపత్కర పరిణామం. మరోసారి అడుగుతున్నాను. పాకిస్థాన్ పై దాడుల గురించి ఆ దేశానికి ముందే తెలియడం వల్ల ఎన్ని భారతీయ విమానాలను కోల్పోయాం ఇది తప్పిదం కాదు. నేరం. దేశానికి నిజం తెలియాలి." అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. దీనికి జైశంకర్ గతంలో మాట్లాడిన వీడియోను జోడించారు.

**రాహుల్ వ్యాఖ్యలకు మాణకం ఠాగూర్ మద్దతు** - మిగతా 2 లో

## ఆ నలుగురిని కలిపి విచారించాలి




- వారం రోజుల కస్టడీకి సిట్ పిటిషన్
- మరోవైపు కేసిరెడ్డి వాంగ్మూలం రికార్డ్ చేసేందుకు
- అనుమతివ్వాలని ఈడీ పిటిషన్
- దీనిపై విచారణ వాయిదా
- లిక్కర్ స్కామ్ కేసులో ఏ-1గా కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి

## విశాఖ డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా




- హాజరుకాని నేతలపై లోకేశ్ ఆగ్రహం
- డిప్యూటీ మేయర్ పదవి జనసేనకు కేటాయింపు
- ఎన్నికకు పూర్తి స్థాయిలో హాజరు కాని టీడీపీ కార్పొరేటర్లు...!
- చర్యలు తీసుకోవడానికి వెనుకాడవద్దన్న లోకేశ్

## ప్రభుత్వ పథకాలు, పౌరసేవల పై ఆకస్మిక తనిఖీలు !

- సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం
- ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధి పై ప్రత్యేక దృష్టి
- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు
- రేషన్, దీపం-2, ఆర్టీసీ, పంచాయతీ సేవలపై అభిప్రాయాలను పరిశీలన
- ప్రజా అభివృద్ధే లక్ష్యంగా అధికారులు చర్యలు తీసుకోవాలి



ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ క్రమంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ తరుణంలో ఏపీలో అమలవుతున్న ప్రభుత్వ పథకాల అమలు పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు రేషన్, దీపం-2, ఆర్టీసీ, పంచాయతీ సేవలపై అభిప్రాయాలను పరిశీలించారు. ప్రభుత్వ పథకాలు, పౌరసేవల పై జూన్ 12 తర్వాత ఆకస్మిక తనిఖీలు ఉంటుందని సీఎం సూచించారు. కూటమి ప్రభుత్వం అందించే సేవల పట్ల రాష్ట్ర ప్రజలు సంతృప్తి వ్యక్తం చేయాలని అన్నారు. ప్రజా అభివృద్ధే లక్ష్యంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం అని తెలిపారు. సౌకర్యాలు, సదుపాయాలు ఇంకా మెరుగుపరచాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. - మిగతా 2 లో

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
మంగళవారం 20 - 05 - 2025

# మొదటిపేజీ తరువాయి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వజ్రం లాంటోడు



ప్రభుత్వంలో భాగం అవ్వడం వల్ల నా జన్మ ధన్యమైందని ఎమోషనల్ అయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వజ్రం లాంటోడని.. ఆయన హృదయ అంతరాల్లోంచి ఈ పథకం ఉద్భవించిందని భట్టి విక్రమార్క చెప్పారు. భూమి కోసం ఈ గడ్డపై పోరాటాలు జరిగాయని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది అని అన్నారు. అటవీ సంపద ఫలాలు పూర్తిగా గిరిజనులకే దక్కాలని చెప్పారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజన కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని, భూములే కాదు వాటిని చదును చేసేందుకు నిధులు ఇస్తున్నామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రతి పైసా ప్రజలకే ఖర్చు చేస్తోందని, నిత్యం ప్రజల కోసం ఈ ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. గిరిజనులు ఆత్మగౌరవంతో బతకాలనే ఈ కార్యక్రమం తెచ్చామని, తమపై చేసే అనవసర విమర్శలను కుట్రలగానే చూస్తామని అన్నారు. సంపద సృష్టిస్తాం.. సృష్టించిన సంపద పేదలకు పంచుతాం.. ఇదే తమ నినాదమని భట్టి చెప్పారు.

## ఆ నలుగురిని కలిపి విచారించాలి




ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సిట్ దూకుడు పెంచింది. విజయవాడ ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. లిక్కర్ స్కామ్ కేసులో నిందితులైన ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, గోవిందప్పను వారం రోజుల కస్టడీకి ఇవ్వాలని ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు సిట్ అధికారులు.ఆ నలుగురిని కలిపి విచారించాల్సిన అవసరముందని పిటిషన్ లో పేర్కొన్నారు. ఈ పిటిషన్ పై ఏసీబీ కోర్టు రేపు విచారణ జరిపే అవకాశం ఉంది. మరోవైపు కేసిరెడ్డి వాంగ్మూలం రికార్డ్ చేసేందుకు అనుమతివ్వాలని ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్(ఈడీ) పిటిషన్ వేసింది. దీనిపై విచారణ రేపటికి వాయిదా పడింది.ఏపీలో సంచలనం రేపిన లిక్కర్ స్కామ్ కేసులో కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఏ-1గా ఉన్నారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణ మోహన్ రెడ్డి, భారతి సిమెంట్స్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్ప నిందితులుగా ఉన్నారు.మద్యం ముడుపులు, కమిషన్ వ్యవహారంలో ఈ నలుగురికి తెలిసి కొన్ని విషయాలు జరిగాయని సిట్ అధికారులు చెబుతున్నారు. అందుకే, ఆ నలుగురిని కలిపి విచారించాల్సిన అవసరం ఉందంటున్నారు. అప్పుడే ఈ కేసులో దర్యాప్తునకు అవకాశం ఉంటుందన్నారు. నలుగురు కీలక నిందితుల కస్టడీ పిటిషన్‌పై కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.మరోవైపు కేసిరెడ్డి వాంగ్మూలం రికార్డ్ చేసేందుకు అనుమతి ఇవ్వాలని విజయవాడ కోర్టులో మూడు రోజుల క్రితం పిటిషన్ వేసింది ఈడీ. ఈ పిటిషన్ ఇవాళ ఏసీబీ కోర్టులో విచారణకు వచ్చింది. కేసిరెడ్డి వాంగ్మూలం రికార్డ్ చేసేందుకు అనుమతివ్వాలని ఈడీ తరపు న్యాయవాదులు కోరారు. కాగా, విచారణను ఏసీబీ కోర్టు రేపటికి వాయిదా వేసింది.

## విశాఖ డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా



గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) డిప్యూటీ మేయర్ ఎన్నిక అనూహ్యంగా వాయిదా పడటం అధికార తెలుగుదేశం పార్టీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కార్పొరేటర్లు తగినంత సంఖ్యలో హాజరుకాకపోవడమే దీనికి కారణం. ఈ పరిణామంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు జరగాల్సిన జీవీఎంసీ డిప్యూటీ మేయర్ ఎన్నికకు మొత్తం 74 మంది సభ్యులకు గాను కేవలం 54 మందే హాజరయ్యారు. ఎన్నిక నిర్వహణకు కనీసం 56 మంది సభ్యుల కోరం అవసరం కాగా, ఇద్దరు సభ్యుల కొరత ఏర్పడింది. దీంతో అధికారులు ఎన్నికను రేపటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే కౌన్సిల్ సభ్యులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టమైన ఆదేశాలు జారీ అయినప్పటికీ, పలువురు గైర్హాజరు కావడం గమనార్హం.ఈ పరిణామాలపై టీడీపీ అధిష్ఠానం సీరియస్‌గా దృష్టి సారించింది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, ఈ ఎన్నికకు గైర్హాజరైన కార్పొరేటర్లకు తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని రాష్ట్ర నాయకత్వాన్ని ఆదేశించినట్లు సమాచారం. కొందరిపై కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడవద్దని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన కీలక సూచనలు చేసినట్లు తెలిసింది.ఈ పరిణామాలపై ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ... జీవీఎంసీలో తమకు కావాల్సినంత సంఖ్యాబలం ఉందని తెలిపారు. "డిప్యూటీ మేయర్ అభ్యర్థి ఎంపిక విషయంలో నిర్ణయం తీసుకోవడంలో కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవమే. గత రాత్రి 11 గంటలకు ఆ పదవిని జనసేన పార్టీకి కేటాయించాలని నిర్ణయించాం" అని పల్లా తెలిపారు. టీడీపీలో కూడా ఆ పదవిని ఆశించేవారు ఉన్నారని ఆయన గుర్తుచేశారు. ఎన్నిక వాయిదా పడటానికి సమన్వయ లోపం కూడా ఒక కారణమని, అందుకే ఈ ఇబ్బంది తలెత్తిందని ఆయన అంగీకరించారు. జీవీఎంసీ కౌన్సిల్‌కు సభ్యులంతా హాజరవుతారని, దీనికి తాను పూర్తి బాధ్యత వహిస్తానని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.రేపు జరగనున్న ఎన్నికకు సభ్యులందరూ హాజరై, డిప్యూటీ మేయర్ ఎన్నిక ప్రశాంతంగా ముగిసేలా చూడాలని పార్టీ శ్రేణులకు అధిష్ఠానం నుంచి గట్టి ఆదేశాలు అందినట్లు తెలుస్తోంది. ఈ పరిణామం విశాఖ రాజకీయాల్లో కొంత అలజడి సృష్టించింది.

## జూన్ 12 తర్వాత ఆకస్మిక తనిఖీలు

దీపం-2 పథకం లబ్ధిదారులకు ఒకేసారి 3 సిలిండర్ల సొమ్ము ఇచ్చే అంశంపై సీఎం పరిశీలించనున్నట్లు తెలుస్తోంది. డేటా అనలటిక్స్‌కు అన్ని శాఖల్లో అత్యంత ప్రాధన్యమివ్వాలని అధికారులకు సీఎం చంద్రబాబు మార్గనిర్దేశం చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశంలో వెల్లడించారు.

## భారత్ ఎన్ని విమానాలు కోల్పోయింది దేశానికి నిజం తెలియాలి

మొదటిపేజీ తరువాయి

మరోవైపు, రాహుల్ గాంధీ వ్యాఖ్యలను కాంగ్రెస్ ఎంపీ మాణకం ఠాగూర్ సమర్థించారు. "2025 మే 17న ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఒక నిర్దిష్టమైన ప్రశ్నను అడిగారు. పాక్ కు భారత్ చేసే దాడుల గురించి ముందుగానే తెలుసు కాబట్టి మనం ఎన్ని భారతీయ విమానాలను కోల్పోయాం? ఏ పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలోనైనా ప్రతిపక్షాలు జాతీయ భద్రత విషయాలను లేవనెత్తినప్పుడు మంత్రులు స్పందించాల్సిన బాధ్యత ఉంటుంది. అయినప్పటికీ విదేశాంగ మంత్రి జైశంకర్ మౌనంగా ఉన్నారు. ఈ నిశ్శబ్దం తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతుంది. పాక్ కు ఆపరేషన్ సిందూర్ గురించి ముందుగానే ఎందుకు సమాచారం ఇచ్చారు ఈ కార్యాచరణ గోప్యత ఉల్లంఘనకు ఎవరు అధికారం ఇచ్చారు? దీని కారణంగా మన సాయుధ దళాలు ఎలాంటి పరిణామాలను ఎదుర్కొన్నాయి? ఇది దౌత్యపరమైన విషయం కాదు. శత్రువుకు ముందస్తు సమాచారం ఇవ్వడం నేరం. దేశానికి నిజం తెలియాలి" అని మాణికం ఠాకూర్ ఎక్స్?లో పోస్ట్ చేశారు.

**గతంలోనూ ఆరోపణలు**

పాక్ ఉగ్రవాద వ్యవస్థలపై గురిపెట్టిన విషయాన్ని ఆపరేషన్ సిందూర్ మొదలుపెట్టడానికి ముందే కేంద్ర సర్కారు ఆ దేశానికి చెప్పి తప్పు చేసిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ శనివారం విమర్శించారు. పాక్‌పై దాడి గురించి ఆ దేశానికి ముందే సమాచారం ఇవ్వడం నేరమని ఆరోపించారు. దాడుల గురించి పాక్?కు ముందే సమాచారం ఇచ్చినట్లు విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ బహిరంగంగా అంగీకరించారని చెప్పారు. వారికి అలా వెల్లడించడానికి ఎవరు అధికారం ఇచ్చారని, దాని ఫలితంగా ఈ ఆపరేషన్లో భారత వాయుసేన ఎన్ని విమానాలు కోల్పోయిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రశ్నల వర్షం కురిపించారు. దీనికి జైశంకర్ వ్యాఖ్యల వీడియోను జోడించారు.

**ఆ వీడియోలో జైశంకర్ ఏమన్నారంటే?**

ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేయడానికి ముందు పాక్ కు సమాచారం ఇచ్చినట్లు జైశంకర్ చెప్పినట్లు వీడియోలో ఉంది. "ఆపరేషన్ ప్రారంభంలో తాము పాక్ కు ఒక సందేశాన్ని పంపించాం. పాక్



ఉగ్రవాద స్థావరాలపై దాడి చేస్తున్నామని, పాక్ సైనిక స్థావరాలపై కాదని చెప్పాం. ఈ దాడుల్లో జోక్యం చేసుకోకుండా పాక్ ఆర్మీ బయట నిలబడే అవకాశం ఉంది. ఆ మంచి సలహాను పాక్ పట్టించుకోలేదు" అని జైశంకర్ వ్యాఖ్యానించారు.

**ఖండించిన విదేశాంగ శాఖ**

అయితే రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై భారత విదేశాంగ శాఖ ఇప్పటికే క్లారిటీ ఇచ్చింది. ఈ వ్యాఖ్యలు వాస్తవాలను పూర్తిగా తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని ఖండించింది. ఆపరేషన్ సిందూర్ మొదలైన తొలి దశలో చేసిన హెచ్చరికను, ఆపరేషన్‌కు ముందు చేసినట్లు ఆరోపించడం తప్పుడు వ్యాఖ్యగా పేర్కొంది.

## బంగాళాఖాతంలో శక్తి తుపాను



మొదటిపేజీ తరువాయి

దక్షిణ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తమిళనాడు నుంచి ఆంధ్రప్రదేశ్ వైపు కదులుతోంది. రానున్న రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో ఇది తుపానుగా మారనుంది. దీనికి శక్తి తుపాను అని పేరు పెట్టారు. దీంతో ఇవాల్టి నుంచి ఒక వారం రోజుల పాటు ఏపీ, తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.వారంరోజుల పాటు ఏపీ, తెలంగాణసహా దక్షిణాది రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, పిడుగులు పడే అవకాశం కూడా ఉందని, వర్షం పడే సమయంలో చెట్ల కిందకు వెళ్లకూడదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.ఏపీలో ఇవాళ ఉదయం నుంచి సాయంత్రం వరకూ వాతావరణం మేఘావృతం అయ్యి ఉంటుంది. సాయంత్రం రాయలసీమ, కోస్తాంధ్ర ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. విజయనగరం, పార్వతీపురం మన్యం, ఏలూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కర్నూలు, నంద్యాల, వైఎస్ఆర్, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అయితే, ఆయా జిల్లాల్లో పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.తెలంగాణలో ఇవాళ అక్కడక్కడా భారీ వర్షం కురుస్తుందని ఐఎండీ తెలిపింది. సాయంత్రం 5గంటల తరువాత పశ్చిమ తెలంగాణలో వర్షం మొదలై రాతంత్రా కురిసే అవకాశం ఉంది. గద్వాల్, మహబూ నగర్, నిజామాబాద్, బెల్లంపల్లి, జగిత్యాల ఇలా కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అయితే, గాలి వేగాన్ని బట్టి వర్షం పడే ప్రాంతాలు మారే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు రాబోయే మూడు రోజుల్లో తెలంగాణలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాగల మూడు రోజులలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుండి ఐదు డిగ్రీలు తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉందని పేర్కొంది.

## పాలన చేతకాదన్నారు.. ఇప్పుడేమైంది ?

మొదటిపేజీ తరువాయి

ఉంది. ఇప్పుడు తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు పేదల ఇళ్లకు వెళ్లి సన్నబియ్యం తింటున్నారు. మీరంతా సన్నబియ్యం తింటున్నారా? లేదా?" అని రేవంత్ రెడ్డి అడిగారు.నల్లమల డిక్లరేషన్‌ను ప్రకటిస్తూ.. "ఎవరో నాయకుడు వచ్చి నల్లమలను అభివృద్ధి చేయాలని అనేవారు. ఇప్పుడు నేను సీఎంగా నల్లమల నుంచి మాట్లాడుతుంటే నా గుండె ఉప్పొంగిపోతోంది. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ఈ ప్రాంత రుణం తీర్చుకుంటున్నాం. నల్లమల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచించాలి.నల్లమల ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని సహచర మంత్రిని కోరుతున్నా. ఒకప్పుడు పోడు భూములు పోరుభూములుగా మారాయి. దేశంలో ఎన్నో ప్రాజెక్టులను పాలమూరు బిడ్డలు కట్టారు. పాలమూరు ప్రజలు కట్టిన ప్రాజెక్టులు నేడు దేశానికి వెన్నెముకగా ఉన్నాయి" అని రేవంత్ రెడ్డి చెప్పారు."మహాలక్ష్మి పథకం ద్వారా ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం అందిస్తున్నాం. అప్పట్లో ఆడబిడ్డలు వారి అమ్మగారి ఇంటికి వెళ్లాలన్నా, అమ్మవారిని దర్శించుకోవాలన్నా ఇంటి ఆయన (భర్త) దగ్గర చెయ్యి చాపాల్సిన పరిస్థితి. ఇప్పుడు ఇంటాయన ఆఫీస్ కి పోతే అమ్మవారి దర్శనం చేసుకుని, అమ్మగారి ఇంటికి పోయి పలకరించి మళ్లీ సాయంత్రానికి ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ఇంటికి వచ్చే ఏర్పాట్లను చేశాం. ఈ 16-17 నెలల్లో దాదాపుగా 5500 కోట్ల రూపాయలు ఆడబిడ్డల ఉచిత బస్సుకు మనం ఖర్చు పెట్టాం. ఇదే కాదు ఇప్పుడు సోలార్



పంపు సెట్లు పెట్టుకున్నాం. ఇక్కడ సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాం" అని రేవంత్ రెడ్డి చెప్పారు.

## రైల్వే శాఖ కొత్త యాప్ 'స్వరైల్'




మొదటిపేజీ తరువాయి

భారతీయ రైల్వే ప్రయాణికులకు మెరుగైన, ఆధునిక సేవలను అందించే దిశగా ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ) ఒక కీలక ముందడుగు వేసింది. కొన్ని నెలల క్రితమే నిశ్శబ్దంగా 'స్వరైల్' పేరిట ఒక సరికొత్త రైల్వే యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ (క్రిస్) అభివృద్ధి చేసిన ఈ యాప్‌ను 'సూపర్ యాప్'గా పేర్కొంటున్నారు. ఇప్పటివరకు ఐఆర్‌సీటీసీ అందిస్తున్న దాదాపు అన్ని రకాల సేవలను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ యాప్ ప్రత్యేకత. పాత ఐఆర్‌సీటీసీ రైల్ కనెక్ట్ యాప్‌తో పోలిస్తే ఇది ఎన్నో ఆధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకుంది.ప్రస్తుతం ఈ 'స్వరైల్' యాప్ గూగుల్ ప్లే స్టోర్ మరియు ఆపిల్ యాప్ స్టోర్‌లలో డౌన్‌లోడ్ చేసుకోవడానికి సిద్ధంగా ఉంది. ఇది ఇంకా బీటా దశలోనే ఉన్నప్పటికీ, వినియోగదారులు తమ పాత ఐఆర్‌సీటీసీ రైల్ కనెక్ట్ ఖాతా వివరాలతో లాగిన్ కావచ్చు లేదా కొత్త ఖాతాను సృష్టించుకోవచ్చు.టికెట్ బుకింగ్ నుంచి ఇతర సేవల వరకు అన్నీ సులువే 'స్వరైల్' యాప్ ద్వారా రిజర్వ్, అన్ రిజర్వ్ మరియు ప్లాట్‌ఫాం టికెట్లను సులభంగా బుక్ చేసుకోవచ్చు. ఇందుకోసం ఇకపై పొడవైన క్యూలలో నిలబడాల్సిన అవసరం లేదు. రిజర్వ్ లేదా అన్ రిజర్వ్ టికెట్ బుక్ చేసుకోవాలంటే, యాప్‌లో సంబంధిత ఆప్షన్‌ను ఎంచుకుని, ప్రయాణ ప్రారంభ, గమ్యస్థాన వివరాలు, తేదీ, ప్రయాణ తరగతిని ఎంటర్ చేస్తే సరిపోతుంది. 'సెర్చ్' బటన్ నొక్కగానే, ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌లో మాదిరిగానే అందుబాటులో ఉన్న రైళ్ల జాబితా కనిపిస్తుంది.ఈ యాప్ కేవలం టికెట్ బుకింగ్‌కే పరిమితం కాలేదు. పాత రైల్వే యాప్‌లతో పోలిస్తే 'స్వరైల్' చాలా ఆధునిక ఇంటర్‌ఫేస్‌ను కలిగి ఉంది. దీనివల్ల వినియోగదారులు తాము కోరుకున్న సేవలను సులభంగా, తక్కువ క్లిక్స్‌తో పొందవచ్చు. చాలా బ్యాంకింగ్ యాప్‌లలో ఉన్నట్లుగానే, ఐఫోన్ యూజర్లు ఫేస్ ఐడీ ద్వారా, ఆండ్రాయిడ్ యూజర్లు ఫింగర్‌ప్రింట్ సెన్సార్ ద్వారా లాగిన్ అయ్యే సౌకర్యం కూడా ఉంది.యాప్ హోమ్ స్క్రీన్‌పై రైళ్లను వెతకడం, పీఎన్ఆర్ స్టేటస్ తనిఖీ చేసుకోవడం, మీ కోచ్ ఎక్కడుందో తెలుసుకోవడం, రైలును ట్రాక్ చేయడం, ఆహారం ఆర్డర్ చేసుకోవడం, రైల్వే అధికారుల సహాయం కోరడం, ఫీడ్‌బ్యాక్ ఇవ్వడం, టికెట్ రీఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవడం వంటి అనేక ఆప్షన్లు కేవలం ఒక్క ట్యాప్‌తో అందుబాటులో ఉంటాయి. అంటే, ఇకపై వేర్వేరు యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకోవాల్సిన లేదా సంక్లిష్టమైన యూజర్ ఇంటర్‌ఫేస్‌లో ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండదు. తరచూ ప్రయాణించే వారికి బుకింగ్‌లను నిర్వహించడం కష్టంగా ఉంటే, 'స్వరైల్' యాప్‌లోని 'మై బుకింగ్స్' విభాగం గత, భవిష్యత్ రైల్వే బుకింగ్‌లన్నింటినీ సులభంగా చూసుకునే వీలు కల్పిస్తుంది.

**లగేజీ పంపేందుకు ప్రత్యేక సౌకర్యం**

ఈ యాప్‌లో 'లార్జ్ షిప్‌మెంట్ సర్వీసెస్' అనే ఒక ప్రత్యేక ఫీచర్ కూడా ఉంది. దీన్ని యాక్టివేట్ చేసుకోవడానికి, యాప్ దిగువన ఉన్న మెనూ బటన్‌పై ట్యాప్ చేసి, కుడివైపు బార్‌లోని "షో/హైడ్ సర్వీసెస్" ఆప్షన్‌ను ఎంచుకుని, "లార్జ్ షిప్‌మెంట్ సర్వీసెస్" టోగుల్‌ను ఆన్ చేయాలి. ఆ తర్వాత హోమ్ ట్యాబ్‌కు వెళితే, ప్లాన్ షిప్‌మెంట్, ట్రాక్ షిప్‌మెంట్, ఫ్రైట్ కాలిక్యులేటర్, ఫ్రైట్ టెర్మినల్స్, ఫ్రైట్ రూట్స్ వంటి కొత్త ఆప్షన్లు కనిపిస్తాయి. తరచూ ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి లగేజీ పంపాల్సిన వారికి ఈ ఫీచర్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.


# రైతులకు భరోసా..

## ఎరువుల దుర్వినియోగానికి అడ్డుకట్ట!



**నిర్మల్ /మే 19/తెలంగాణ సేన న్యూస్** : రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న భారీ రాయితీలతో కూడిన ఎరువులు కొందరు స్వార్థపరుల చేతుల్లో దుర్వినియోగం అవుతున్న నేపథ్యంలో, ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్రం విప్లవాత్మక చర్యలు చేపట్టింది. పాత తరం మిషన్లలో సరైన వివరాలు నమోదు కాకపోవడంతో అర్హులైన రైతులు నష్టపోతుండగా, దీనిని నివారించేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఈ-పాస్ మిషన్లను ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయించింది.కేంద్ర ప్రభుత్వ సహకారంతో దాదాపు 20-25 ఎరువుల కంపెనీలు 50 నుంచి 90 శాతం వరకు రాయితీలను అందిస్తున్నాయి. అయితే, పాత మిషన్లలో సరైన సిగ్నల్ లేకపోవడంతో రైతుల నుంచి కచ్చితమైన సమాచారం నమోదు కాలేదు. ఈ కారణంగా, రైతులు కాని వారు కూడా ఎరువులను తీసుకెళ్లి తోళ్ల పరిశ్రమలు మరియు ఇతర అవసరాలకు వినియోగించేవారు. దీంతో నిజమైన రైతులకు అందాల్సిన రాయితీ ఎరువులు పక్కదారి పట్టేవి.ఈ సమస్యను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం, ఎరువుల దుర్వినియోగాన్ని అరికట్టడానికి మరియు రైతులకు పూర్తి ప్రయోజనం చేకూరడానికి ఎల్-1 స్కానర్‌తో కూడిన పీవోఎస్ ఆండ్రాయిడ్ స్మార్ట్ డివైజ్‌లు మరియు ఈ-పాస్ మిషన్లను ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ నూతన విధానంతో, రైతులు ఎరువులు తీసుకునే సమయంలో వారి వివరాలు ఈ-పాస్ మిషన్‌లో ఖచ్చితంగా నమోదు చేయబడతాయి.

**ఎరువుల నమోదు ఇకపై తప్పనిసరి** : జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ఈ విషయంపై స్పష్టమైన




ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని ప్రతి రైతు వారు తీసుకునే ఎరువుల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలి. అంతేకాకుండా, జిల్లాలో ఎంత మంది రైతులు ఉన్నారు, ఒక్కో రైతుకు ఎంత భూమి ఉంది, అందులో తరి మరియు చెలక భూమి ఎంతెంత ఉంది, ఏ పంటకు ఏ మోతాదులో ఎరువులు వాడుతున్నారు అనే పూర్తి సమాచారాన్ని నమోదు చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ ద్వారా, సబ్సిడీ ఎరువుల దుర్వినియోగానికి పూర్తిగా అడ్డుకట్ట వేయవచ్చు.నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించబడిన ఎల్-1 స్కానర్ పీవోఎస్ ఆండ్రాయిడ్ స్మార్ట్ డివైజ్‌లు ఎటువంటి సిగ్నల్ సమస్యలు లేకుండా పనిచేస్తాయి. ఫర్టిలైజర్ డీలర్లు ఎరువులు విక్రయించే సమయంలో సిగ్నల్ అందడం లేదనే సమస్య ఇక ఉండదు. ప్రతి రైతుకు వారి భూమి మరియు పంట అవసరాలకు అనుగుణంగా ఎంత మోతాదులో ఎరువులు అవసరమో అంతే స్థాయిలో విక్రయించాలి. రైతుల వివరాలు నమోదు చేయకుండా ఎటువంటి డీలర్లు లేదా వ్యాపారులు ఎరువులు అమ్మకూడదని అధికారులు తేల్చి చెప్పారు. అంతేకాకుండా, ఎరువుల నిల్వలు మరియు అమ్మకాల వివరాలను ఎప్పటికప్పుడు ఈ-పాస్ మిషన్‌లో నమోదు చేయడం తప్పనిసరి.

**పీవోఎస్ ఆండ్రాయిడ్ డివైజ్ తో రైతులకు నిజమైన లబ్ధి**

జిల్లా వ్యవసాయాధికారి అంజి కుమార్ మాట్లాడుతూ, "ఎల్-1 స్కానర్ పీవోఎస్ ఆండ్రాయిడ్ స్మార్ట్ డివైజ్‌లు, ఈ-పాస్ మిషన్ల ద్వారా రైతుల యొక్క కచ్చితమైన వివరాలను నమోదు చేయవచ్చు. దీనివల్ల సిగ్నల్ సమస్య ఉండదు. ఎరువులు దుర్వినియోగం కావడానికి ఎటువంటి అవకాశం ఉండదు. ఫర్టిలైజర్ డీలర్లు తప్పనిసరిగా మిషన్‌లో రైతుల వివరాలు నమోదు చేసిన తర్వాతే ఎరువులు అమ్మాలి. ఒకే రైతు ఎక్కువ మొత్తంలో ఎరువులు తీసుకెళ్లడానికి వీలు లేదు. డీలర్లు కూడా బాధ్యతగా వ్యవహరించి, అధికారుల సూచనల మేరకు రైతులకు వారి పొలాలకు అవసరమైన మేరకే ఎరువులు అందించాలి" అని తెలిపారు.మొత్తానికి, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యల ద్వారా రైతులకు నిజమైన లబ్ధి చేకూరనుంది. ఎరువుల దుర్వినియోగం నిరోధించబడి, సబ్సిడీ పథకం యొక్క అసలు లక్ష్యం నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# జాతీయ స్థాయిలో అవార్డు అందుకున్న ఆశ్రిత సంస్థ




**బన్సీలాల్ పేట్, మే 19** : బాలల హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తున్న ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ సేవలను గుర్తించి జాతీయ స్థాయిలో ఉత్తమ సంస్థ అవార్డు లభించింది.'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్' వ్యవస్థాపకుడు, అమెరికాలోని వరల్డ్ లా కాంగ్రెస్ వరల్డ్ జురియస్ట్ అవార్డు అందుకున్న ఏకైక భారతీయుడు, సుప్రీంకోర్టు న్యాయవాది భువన్ రిభు చేతుల మీదుగా ఢిల్లీ లో జరిగిన సమావేశంలో తాను ఈ అవార్డు అందుకున్నానని ఆశ్రిత సంస్థ డైరెక్టర్ ఎస్.నాగరాజ తెలిపారు.హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల అక్రమ రవాణా అరికట్టడానికి తాము చేసిన కృషికి జాతీయస్థాయిలో గుర్తింపు లభించడం తమకు ఎంతో ఆనందంగా ఉన్నదని నాగరాజు అన్నారు.దేశవ్యాప్తంగా 262 స్వచ్ఛంద సంస్థలతో నడుస్తున్న జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ లో తమ ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ కూడా భాగస్వామి కావడం తమకు సంతోషంగా ఉన్నదని నాగరాజా అన్నారు.2008 నుండి తమ ఆశ్రిత సంస్థ, జిల్లా బాలల సంక్షేమ కమిటీ, మరియు జిల్లా సంక్షేమ విభాగం,జిల్లా బాలల రక్షణ విభాగం, పోలీసులు, కార్మిక శాఖ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సహకారంతో ఇల్లు వదిలి పారిపోయిన పిల్లలను చేరదీసి, తిరిగి కన్నవారికి అప్పగించడం, ఎవరూ లేని వారికి ఆశ్రయం కల్పించి, చదివించడం,ఎ బాల్య వివాహాలు అరికట్టడం, బాలల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల అక్రమ రవాణా నివారించడానికి పని చేస్తున్నామని నాగరాజ తెలిపారు. జాతీయ స్థాయిలో అవార్డు రావడంలో తమ సంస్థ సిబ్బంది కృషి కూడా ఉన్నదని ఆయన అన్నారు.

# స్వర్ణ గిరిలో శ్రావణ నక్షత్ర రథోత్సవ

**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,మే 19** : స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రం అయినా శ్రావణ నక్షత్రం సందర్భంగా ఈ రోజు సాయంత్రం 6:30 కి స్వామివారి రథోత్సవ సేవ ఆదిమధ్యాంతరహితుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో రథం పై శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.



# స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో గిరి ప్రదక్షణ



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, మే 19** : వేంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రం అయినా శ్రావణ నక్షత్రం శుభ సందర్భంగా స్వామి వారి గిరిప్రదక్షిణ నిర్వహించారు. భువనగిరి పట్టణంలోని స్వర్ణ గిరి క్షేత్రం లో సోమవారం ఉదయం భక్త జన సమూహంతో ప్రదర్శన సాగింది. లోక కళ్యాణం కొరకు సుదర్శన నారసింహ హవనం నిర్వహించారు.

# కేంద్ర ప్రభుత్వ వైఫల్యం కారణంగానే ఉగ్రదాడి

**పది ఏండ్ల బిజెపి పాలనలో పేదలకు ఒరిగిందేమీ లేదు**

**ఒకే ఎన్నిక విధానం నిరంకుశ మైనది**

**యుద్ధం వద్దు శాంతి కావాలనే వారు దేశద్రోహులా**

**సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు**

**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,మే 19** : కేంద్ర ప్రభుత్వ వైఫల్యం కారణంగానే ఉగ్ర దాడి జరిగిందని, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు ఆరోపించారు.సోమవారం భువనగిరి పట్టణం సుందరయ్య భవన్ లో, పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరంకుశ విధానం విడనాడాలి అని, దేశంలో పేరుకుపోయిన ప్రజా సమస్యలను పరిష్కరించాలి అన్నారు. సందర్భంగా మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతీ విషయం లో నియంతృత్వ వైఖరి అవలంబిస్తుందని అన్నారు.ఒకే దేశం ఒకే ఎన్నిక పేరుతో ఆదివారం




హైదరాబాద్ లో అవగాహన సభ పెట్టారని, దానికి కేంద్ర మంత్రి ఆన్ లైన్ లో హాజరయ్యారని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో ఒకే ఎన్నిక విధానం అసాధ్యం అన్నారు. రాచరిక పరిపాలన దిశగా బీజేపీ అడుగులు వేస్తుంది అని విమర్శించారు.ఒకే దేశం ఒకే ఎన్నిక అంశం పై జరిగే నష్టాన్ని ఆయన వివరించారు .పహాల్గం ఉగ్రదాడి విషయం లో బీజేపీ విధానం తానే పాలక వర్గం తానే ప్రతిపక్షంగా వ్యవహరిస్తున్న తీరును ఆయన ఎండగట్టారు. ఉగ్రదాడీ విషయంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించాల్సిన సమయంలో ప్రతిపక్ష కాంగ్రెస్,తృణమూల్ కాంగ్రెస్ లాంటి పార్టీ ల నుండి హాజరయ్యే ప్రతినిధులను బీజేపీ నిర్ణయించడం ఏమిటి అని వారు ప్రశ్నించారు. బీజేపీ సర్కారు వైఫల్యం కారణంగానే ఉగ్ర దాడి జరిగిందని ఆరోపించారు.ఉమ్మడి రాష్ట్రాల ప్రజల ఆరోగ్య ప్రయోజనాలు కాపాడే జిల్లాలోని బీబీనగర్ ఎయిమ్స్ లో సరైన వసతులు లేవని ఎయిమ్స్ ను ఆయన స్వయంగా సందర్శించినట్లు తెలిపారు..శానిటేషన్ రోగులకు సౌకర్యాలు కల్పించడంలో విఫలం అయ్యారని అని తెలిపారు.స్థానిక కేంద్ర మంత్రులు ఎయిమ్స్ ను పట్టించుకోకపోవడం విచారకరం అన్నారు.ఈ మీడియా సమావేశంలో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య, మాజీ ఎమ్మెల్సీ చేరుపల్లి సీతారాములు, సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాల్ అంతిమయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

**కొత్తగూడ తెలంగాణ సేన** : మండలంలోని బత్తులపల్లి కాంగ్రెస్ పార్టీ కుటుంబంకు చెందిన జాడి వెంకన్న వారి తనయుడు జాడి వేణుగోపాల్ ఆదివారం 18 2025 సాయంత్రం మదగూడెం క్రాస్ రోడ్ వద్ద ద్విచక్ర వాహనం ప్రమాదంలో తుది శ్వాస విడిచారు నేడు వారి స్వగృహంలో వారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి. వజ్జ సారయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు. జాడి వెంకటేశ్వర్లు గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలుదండి వేణు కొత్తగూడ టౌన్ ఉపాధ్యక్షులు.జనగాం రామస్వామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతిని తెలిపి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.



# ఆదర్శ నేత పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు**

**నర్సంపేట తెలంగాణ సేన** : ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు. కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం దగ్గర సుందరయ్య గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈసందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు. కులవ్యవస్థను నిరసించిన సుందరయ్య అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి లోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నాడని కొనియాడారు. సహచరులు పుచ్చలపల్లి సుందరయ్యను "కామ్రేడ్ పి.ఎస్." అని పిలిచే వారని అన్నారు. సుందరయ్య మార్క్సిస్ట్ పార్టీ నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపాడు. స్వాతంత్ర్య సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. సుందరయ్య భార్య కూడా సీపీఐ-ఎంలోని ముఖ్య నాయకురాలు. తెలంగాణ ప్రజల పోరాటం - దాని పాఠాలు, విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు, నివేదికలు రాశాడు గొప్ప కమ్యూనిస్టు నాయకుడు అన్నారు. పార్లమెంటు



సభ్యునిగా సుదీర్ఘ కాలం పనిచేశాడు, ఆ సమయంలో పార్లమెంటుకు కూడా సైకిల్ మీద వెళ్లి ఆదర్శ కమ్యూనిస్ట్ పార్టీ నేతగా మన్ననలు పొందాడు. నిజాం పాలన కాలంలో సాగిన తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం ఒక ముఖ్యమైన ఘట్టం. ఆ పోరాటానికి నాయకత్వం వహించిన వాళ్లు లో ముఖ్యులు సుందరయ్య. ఆ పోరాటం చివరి దశలో 1948 నుండి 1952 వరకు సుందరయ్య అజ్ఞాతంలో గడిపాడు. భూస్వామి విధానాలకు వ్యతిరేకంగా జాగిరిదారులకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన కమ్యూనిస్టు ఉద్యమ నేత అని అన్నారు. ఆ పోరాటంలో 10 లక్షల ఎకరాలు పేదలకు పంపిణీ చేశారని గుర్తు చేశారు పేదల ఆకలి తీర్చేందుకు అంబలి కేంద్రాలను ఏర్పాటు చేశారని అన్నారు. పేదల నిత్యవసర అవసరాలు తీర్చేందుకు పట్టణం నుండి తన సైకిల్ పై నిత్యవసర వస్తువులు తెచ్చి గ్రామంలో పేదలకు పంపిణీ చేసేవారు అన్నారు. పేదల కోసం ఆసుపత్రి ఏర్పాటు చేశారని, యువకుల కోసం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారన్నారు. 1930 లోనే సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసి కుల వివక్షత వ్యతిరేకంగా పోరాడారన్నారు, ప్రజల భాగస్వామ్యంతో బందరు కాల్వ పూడిక తీసి రైతులకు మేలు చేశారన్నారు. ఆనాడే కూలి సంఘం,కర్షక సంఘం, కార్మిక సంఘాలను స్థాపించారని గుర్తు చేశారు. చివరి శ్వాస వరకు అను నిత్యం పేదప్రజల కోసం పోరాడిన సుందరయ్య పోరాట స్ఫూర్తిని పునికిపుచ్చుకొని కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి,పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కంది కొండ రాజు బెంబెలి మలహల్ రావు, కలకోట అనిల్, ఎండీ ఫరిదా, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి,రుద్రరపు లక్ష్మి నాయకులు జగన్నాథం కార్తీక్, గణిపాక ఇంద్ర,యాక లక్ష్మి, ఎల్లయ్య, సంతోష్, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయిలో మహిళా కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేస్తాం.. జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు భవానీ



**నిర్మల్/మే 19/తెలంగాణ సేన న్యూస్** : మహిళా కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తానని జిల్లా మహిళా కాగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు భవాని అన్నారు.జాతీయ మహిళా విభాగం అధ్యక్షురాలు అలకలాంబ, రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావ్ ఆదేశాల మేరకు సోమవారం నిర్మల్ జిల్లా అధ్యక్షులు కె, శ్రీహరి రావ్ నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్, ముధోల్, నిర్మల్ నియోజకవర్గలలోనీ 396,గ్రాపంచాయతీలలో 90026బూత్ లలో కమిటీలు వేయడం జరుగుతుందని, జిల్లాలోని మారుముల గ్రామల్లో సైతం కమిటీలు వేసి కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేస్తామన్నారు. నిర్మల్, కడెం, ఖానాపూర్ తదితర మండలాల్లో బూత్ కమిటీలు పూర్తయ్యాయని త్వరలో అన్ని కమిటీలు పూర్తి చేస్తామన్నారు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ ను నిర్మాణం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అపర్ణ, కార్యదర్శి మౌనిక, జిల్లా నాయకులు సుశీల, వసంత, సంగీత, నుశ్రత్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

# పథకాల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలి

**సంబంధిత శాఖల అధికారులు యంత్రాంగంతో సమీక్ష**

**కలెక్టర్ హనుమంతరావు**

**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, మే 19** : ప్రభుత్వ పథకాల దరఖాస్తుదారుల పరిశీలన, వేగవంతం చేయాలని కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాములైన రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు, దరఖాస్తుదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని సంబంధిత శాఖల యంత్రాంగంతో సమీక్షించారు.జూన్ రెండవ తేదీన రాజీవ్ యువ వికాస పథకం ,ఇందిరమ్మ ఇండ్లు పథకాలను అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను జారీ చేయవలసి ఉన్నందున స్క్రూటిని ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలన్నారు.బ్యాంకులలో దరఖాస్తులు పెండింగ్ లేకుండా 95 శాతం పూర్తయిందన్నారు. 4314 దరఖాస్తులు మాత్రమే పెండింగ్ లో ఉన్నందున కారణాలను విశ్లేషించి తగిన ధ్రువీకరణ పత్రాలు సమర్పించని లబ్ధిదారుల కు నోటీసులు ఇవ్వాలి అని సూచించారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో భాగంగా 160 ఇండ్లు బేస్మెంట్ లెవల్ పూర్తి చేసు కున్న లబ్ధిదారులకు, లక్ష రూపాయలు వారి ఖాతాలలో వేయడం జరిగిందన్నారు.నేటికీ నిర్మాణపు పనులు మొదలు పెట్టని లబ్ధిదారులను ఎంపీడీవో లు గుర్తించి డి ఆర్ డి ఓ ద్వారా చేయూతని ఇప్పించాలన్నారు. వర్షాకాలం సమీపిస్తున్నందున పునాది చేపట్టి బేస్మెంట్ ను త్వరితగతిన పూర్తి చేసుకోవాల్సిన అవసరం ఉందని, వర్షాలు పడుతుండగా గోడలు నిర్మించుకోవచ్చు అని



క్యూరింగ్ కు అవకాశం ఉంటుందన్నారు. పునాదిలో ఉంటే గుంటలలో నీళ్లు నిలిచి ఇంటి నిర్మాణం చేపట్టలేని పరిస్థితిలు ఉత్పన్నమ వుతాయన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం తగదని సత్వరమే పరిష్కరించాలని, ప్రజా పాలనలో సుమారు 30 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యపు రాశులు నిలవ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లారీల కొరత సృష్టిస్తే సదరు కాంట్రాక్టర్ ల ను బ్లాక్ లిస్ట్ లో పెడతామన్నారు. వారం రోజులపాటు అధికారులు ఆలక్ష్యం చేయకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టి రైతులకు అండగా నిలవాలని తెలిపారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జెడ్ పి సిఈఓ శోభారాణి, డిఆర్ డి ఒ నాగిరెడ్డి జిల్లా అధికారులు సంబంధిత శాఖల యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రాలపై కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**




**నిర్మల్/మే 19/తెలంగాణ సేన న్యూస్** : తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రాలను సృష్టించి ప్రభుత్వ పథకాల ద్వారా అక్రమంగా లబ్ధి పొందే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హెచ్చరించారు.సోమవారం రాత్రి విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, కొన్ని చోట్ల పథకాల లబ్ధి కోసం కొందరు వాస్తవాలకు విరుద్ధంగా మరణ ధ్రువీకరణ పత్రాలు సృష్టిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ దుశ్చర్యలను అరికట్టేందుకు రెవెన్యూ, పోలీసు శాఖలతో కలిసి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇలాంటి తప్పుడు ధ్రువీకరణ పత్రాల నిర్ధారణ కోసం గ్రామ, వార్డు స్థాయిలలో సమగ్ర తనిఖీలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాలు జారీ చేసిన అధికారులు, వాటిని వినియోగించి లబ్ధి పొందినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.

# రిజిస్ట్రేషన్ కు స్లాట్ బుక్ చేసి నిరాకరించిన డిటి పై చర్యలు తీసుకోండి

**డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి పై**

**కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన మెదినిపూరం మహేశ్వరి**

**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,మే 19** : భూమి రిజిస్ట్రేషన్ కు స్లాట్ బుక్ చేసి నిరాకరించిన, డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.సోమవారం ప్రజావాణిలో రాజాపేట మండలం నరసాపురం గ్రామానికి చెందిన మేదినిపూరం మహేశ్వరి కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.గతంలో ఆమె అత్త మెదినిపూరం లక్ష్మి, 15 జూన్1974 లో కాసుల అన్నపూర్ణమ్మ నుండి కొనుగోలు చేసిన నర్సాపూర్ రెవిన్యూ పరిధిలో నేటి సర్వే నంబర్.11/ఎ, లో 2 ఎకరాలు, సర్వే నంబర్.16/అ.లో 1-8 గుంటల భూమి . సర్వే నంబర్.17/అ.లో , ఎకరాలు 3-150 . మొత్తం.6-2250 కొనుగోలు చెసిందని. తన భర్త మెదినిపూరం రంగయ్య, తన బావ మెదినిపూరం సత్యనారాయణ లు మరణించడంతో . కోడళ్ళు మెదినిపూరం లావణ్య, మెదినిపూరం మహేశ్వరి.లకు అట్టి భూమిని విలునామ వ్రాసి ఇవ్వడం జరిగింది అన్నారు. లక్ష్మి మరణించిన అనంతరం ఇట్టి భూమి ని మా పేరుల మీద పౌతి మార్పిడికై దరఖాస్తు చేయడంతో డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి మా ఆడపడుచుల స్టేట్మెంట్ రికార్డ్ చేసుకున్న అనంతరం ఎలాంటి అభ్యంతరం లేదని మా పేర్ల మీద పౌతి మార్పిడి చేసినట్లు వివరించారు . వాటిపై మాకు పాసుబుక్కులు , రైతుబంధు పొందినట్లు పేర్కొన్నారు. రాజాపేట మండల కేంద్రంలో జీవనం సాగిస్తూ మా కొడుకు బిడ్డలను చదివిపించుకుంటున్నాను అని ,కొన్ని అనివార్య కారణాలతో ఆర్థిక ఇబ్బందుల వల్ల వేరే వారికి రెండు ఎకరాల భూమి విక్రయించడానికి స్లాట్ బుక్ చేసిన సందర్భంలో మా బావ కుమారుడైన మెదినిపూరం మహేష్ గొడవ పెట్టుకొని, స్లాట్ రద్దు చేయించడంతో భూమిని మహేష్ కి అగ్రిమెంట్ చెసి. తేదీ.21 మార్చ్ 2025 రోజున మహేష్ పేరు మీద స్లాట్ బుక్ చేయడం జరిగిందన్నారు. రాజాపేట తహసిల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయమని వెళ్ళితే డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వర రెడ్డి రిజిస్ట్రేషన్ చేయను భూమిపై మీ ఆడపడుచులు ఫిర్యాదు చేశారు అని నిరాకరించారు .మా బావ కుమారుడైన మహేష్ నాకు డబ్బులు అన్న ఇవ్వు , లేదంటే భూమి రిజిస్ట్రేషన్ చేయమని ఇబ్బందులు పెట్టడంతో,దీనికి కారణం డిప్యూటీ తాసిల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి, మహేష్ లు మయందు దయతలచి రిజిస్ట్రేషన్ అమలుచేసి, నిరాకరించిన అధికారి పై చట్ట పరమైన చర్య తీసుకొని న్యాయం చేయగలరని , కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు.



# పేద విద్యార్థికి ఆర్థిక సహాయం



**బైంసా/మే 19/తెలంగాణ సేన న్యూస్** : పట్టణంలోని ఏపీ నగర్ కాలనీకి చెందిన వాగ్మాల కిరణ్ అనే విద్యార్థి ఉష క్రీడల్లో జాతీయ స్థాయికి ఎంపికయ్యారు, ఈనెల 26 నుండి 31 వరకు తమిళనాడులో నిర్వహించే పోటీల్లో పాల్గొనాల్సి ఉన్న నేపథ్యంలో పోటీల్లో పాల్గొనేందుకు ఆర్థిక స్తోమత లేదని తెలుసుకున్న స్థానిక కాలనీవాసులు విద్యార్థికి సోమవారం ఆర్థిక సహాయాన్ని అందించారు, మరిన్ని ఖర్చులు అవసరం ఉన్న నేపథ్యంలో విద్యార్థిని ప్రోత్సహించేందుకు దాతలు సహకరించగలరని విద్యార్థి తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు ఫోన్ పే 97036168244 ( శానే సురేష్ ) నంబర్ కు తోచినంత సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
మంగళవారం 20 - 05 - 2025

## చండూరు డిజిటల్ మీడియా నూతన కమిటీ ఎన్నిక



**చండూరు, తెలంగాణ సేన :** చండూరు డిజిటల్ మీడియా అసోసియేషన్ (సిడిఎంఏ) నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా నియామకం చేశారు. గౌరవ అధ్యక్షుడిగా రాపోలు ప్రభాకర్ , అధ్యక్షుడిగా మోగుదాల శేఖర్, ఉపాధ్యక్షులుగా అబ్బన బోయిన రవి, సంకబుడ్డి శంకర్నాథ్, ప్రధాన కార్యదర్శిగా అన్నేపర్తి మల్లేష్, సహాయ కార్యదర్శులుగా ఇరిగి సుధాకర్, గంజి రాము , కోశాధికారిగా కల్లెట్ల శంకర్, మరి కొంతమందిని సభ్యులుగా నియామకం చేశారు.

## తహసిల్దార్ కు వినతిపత్రం అందజేత



**ముధోల్:19మే(తెలంగాణ సేన న్యూస్) :** మండలంలోని బోరిగాం గ్రా మంలో బుద్ధుని విగ్రహాన్ని ఏ ర్పాటు చేయాలని భారతీయ బౌద్ధమహాసభ నాయకులు, దళిత సంఘాల ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ శ్రీకాంత్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవలే విగ్రహాల ఏర్పాట్లు ఇరువర్గాల మధ్య రాళ్లదాడిలో దళితులపై చేయడం ఎంతవరకు సమం జసం అన్నారు. బోరిగాం గ్రామంలో బుద్ధుని విగ్రహాన్ని దళిత సంఘాల నాయకులు అనుకున్న స్థలంలోనే ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు.లేనియెడల భారతీయ బౌద్ధమహాసభ, దళిత సం ఘాల ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ నాయకులు దళిత సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ముధోల్ లో వీరబ్ర హ్మేంద్రస్వామి శోభయాత్ర



**ముధోల్:19మే(తెలంగాణ సేన న్యూస్.) :** మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి శోభయాత్రను గ్రామస్తులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఏటా ఆనవాయితీగా ఎడ్ల బండ్ల పై ప్రత్యేకంగా అలంకరించి వీరబ్రహ్మేంద్ర స్వామి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ప్రధాన వీధుల గుండా శోభయాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా భజన దిండులచే శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర పై పాటలను పాడుతూ భజనలను చేశారు. ఈ యేడు వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పుష్కలంగా పండాల ని కోరుకున్నారు.ప్రతి సంవ త్సరం వీరబ్రహ్మేంద్రస్వామి శోభాయాత్రను ఆయా నిర్వహించడం జరుగుతుం దన్నారు. అనంతరం కోలీ గల్లి హనుమాన్ ఆలయం వద్ద అ న్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## స్వర్గీయ బండపల్లి చంద్రమ్మ నాల్గవ వర్ధంతి




**జూబ్లీహిల్స్, తెలంగాణ సేన న్యూస్ :** రహమత్ నగర్ చౌరస్తాలో గౌరవ బండపల్లి భవాని శంకర్(నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి/రహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్)గారు మెడికల్ హెల్త్ క్యాంపును ఏర్పాటు చేయించడం జరిగింది. ఈ హెల్త్ క్యాంప్లో 500 మందికి పైగా కంటి పరీక్షలు, డయాబెటిస్,రక్త పరీక్షలు, బీపీ చెక్ అప్ మొదలగునవి చేసి కళ్లద్దాలను పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవ అనిల్ కుమార్ యాదవ్ గారు రాజ్యసభ సభ్యులు, మరియు అసద్ గారు, వివిధ డివిజన్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని బండపల్లిచంద్రమ్మ గారికి నివాళులర్పించి రహమత్ నగర్ డివిజన్ కి వారు చేసినటువంటి సేవలను గుర్తు చేసుకున్నారు.కార్యక్రమంలో పాల్గొన్న వారు రహమత్ నగర్ డివిజన్ జనరల్ సెక్రెటరీ. గ్యార నాగరాజు. మహిళా కాంగ్రెస్ రహమత్ నగర్ జనరల్ సెక్రెటరీ సువర్ణమ్మ. జి అరుణ్ గౌడ్. రవీందర్ రెడ్డి.రాంబాబు. సతీష్. యువజన కాంగ్రెస్ రహమత్ నగర్ డివిజన్. వైస్ ప్రెసిడెంట్ శివ. వెంకటేష్. ఫరీన్ బేగం. సాయి. శ్రవణ్ గౌడ్. పాండు. సికింద్రాబాద్ డిసిసి మైనార్టీ ప్రెసిడెంట్. మోసిన్ కురేసి. ఎర్ర కృష్ణ. అశోక్. కల్లెం శ్రీనివాస్ రెడ్డి. నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్లో ఘనంగా హనుమాన్ మండల పూజ



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపూర్ గ్రామానికి చెందిన బోయిని రామచంద్రం, లతా దంపతులు, సోమవారం గజ్వేల్ లో హనుమాన్ స్వామి ఆధ్వర్యంలో హనుమాన్ మండల పూజ నిర్వహించి రుద్రాభిషేకం, విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి, హనుమాన్ స్వాములకు మహా అన్న ప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా నాయిని ప్రతాప్ రెడ్డి స్వామి మాట్లాడుతూ హనుమాన్ స్వామి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని హనుమాన్ మాల ధారణ శ్రేష్టమని హనుమాన్ మాలధారణ వల్ల కోరిన కోరికలు నెరవేడుతాయని ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు అష్టైశ్వర్యాలు కలుగుతాయని అన్నారు, బోయిని రామచంద్రం, లతా దంపతులు మండల పూజా కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించి హనుమాన్ స్వాములకు తీర్థ ప్రసాదాలు మహా అన్నప్రసాదం అందజేయడం అభినందనీయమని ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని దైవ నామస్మరణ తోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో బోయిని లింగం, సత్తమ్మ, బోయిని భూపాల్ కవిత,అక్షయ, పూజ, లక్ష్మి, చందు, నివేష్, , శ్రీను, శ్యామల, ఎల్లం, మంగ, ప్రసాద్, చిట్టి, ప్రశాంత్,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు,

## తిరంగా ర్యాలీ త్రివిధ దళాలకు గౌరవ వందనం

**మే 20 న హనుమాన్ వాడ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు**

**భారత జవాన్లకు బాసటగా నిలుద్దాం రచ్చ శ్రీనివాస్**

**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, మే 19 :** తిరంగా ర్యాలీ భారత త్రివిధ దళాలకు గౌరవ వందనం,భారత జవాన్లకు బాసటగా నిలుద్దాం అని బిజెపి రాష్ట్ర నాయకుడు రచ్చ శ్రీనివాస్ పిలుపునిచ్చారు . మే 20 జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణంలోని హనుమాన్ వాడ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు.దేశ భద్రత కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి, "ఆపరేషన్ సింధూర్" తో శత్రువుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన మన వీర భారత జవాన్ ల కు విజయానికి సంఘీభావంగా, వారి త్యాగాలకు గౌరవం తెలియజేయడానికి తిరంగా ర్యాలీ కార్యక్రమం జరప తలపెట్టినట్లు తెలిపారు. కుల మతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా, వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ భారత జవాన్లకు బాసటగా నిలవాలని, తిరంగా సంఘీభావ యాత్రను విజయవంతం చేయాలని కోరారు. మంగళవారం సాయంత్రం 4:30 నిమిషాలకు తిరంగా యాత్ర భారత త్రివిధ దళాలకు గౌరవ వందనం చేద్దాం అని, హనుమాన్ వాడ వద్ద సిటిజన్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో ప్రారంభమై వినాయక చౌరస్తా వరకు సాగనుంది అన్నారు.

## గోల్డ్ మెడల్ అందుకున్న బుక్క రమాదేవి శ్రీనివాస్



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ వాస్తవ్యులు బుక్క రమాదేవి శ్రీనివాస్ గణపతి సచ్చితానంద స్వామి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్నారు ఈ సందర్భంగా బుక్క రమాదేవి శ్రీనివాస్ మాట్లాడుతూ భగవద్గీతలోని దాదాపు 700 శ్లోకాలు కంఠస్థంగా పటించి వేద పండితుల ఆధ్వర్యంలో ఇటీవల ఆన్లైన్లో నిర్వహించిన పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా కర్ణాటక రాష్ట్రంలోని మైసూర్ లో శ్రీ సచ్చిదానంద స్వామి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకోవడం జరిగిందని అన్నారు.

### తహశీల్దారును సన్మానించిన పాండురంగారావు

మర్రిగూడ, తెలంగాణ సేన: మర్రిగూడ మండల తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన జక్కర్తి శ్రీనివాసులను పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు తాసిల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాల్వా మెమొంటోతో సన్మానించి స్వాగతం పలికారు. జక్కర్తి శ్రీనివాస్ గతంలో మర్రిగూడ మండల తాసిల్దార్ కార్యాలయంలో 9 సంవత్సరాలు పాటు సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసి మండల ప్రజల మన్ననలు పొందారని మర్రిగూడ నుండి పదోన్నతి పై డిప్యూటీ తాసిల్దార్ గా మునుగోడు, డీఏవోగా దేవరకొండ ఆర్ డి ఓ ఆఫీస్ లో విధులు నిర్వహించి 2021 లో తాసిల్దార్ గా పదోన్నతి పొంది మునుగోడు, చిట్యాల, జార్జిరెడ్డిగూడెంలో బాధ్యతలు నిర్వహించి బదిలీపై మర్రిగూడ తాసిల్దారుగా రావడం సంతోషమని తాసిల్దార్ శ్రీనివాసులు అందరితో కలిసిపోయి అందరి సమస్యలు విని పరిష్కరించడానికి ప్రయత్నం చేసే తత్వం కలిగిన వ్యక్తిని పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు దిశా రిపోర్టర్ మహేశ్వర సతీష్ సూర్య రిపోర్టర్ ప్రకాష్ పాల్గొన్నారు.

# ఆదర్శ నేత పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు**



**నర్సంపేట తెలంగాణ సేన :** ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు. కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం దగ్గర సుందరయ్య గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈసందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు. కులవ్యవస్థను నిరసించిన సుందరయ్య అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి లోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నాడని కొనియాడారు. సహచరులు పుచ్చలపల్లి సుందరయ్యను "కామ్రేడ్ పి.ఎస్." అని పిలిచే వారని అన్నారు. సుందరయ్య మార్క్సిస్ట్ పార్టీ నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపాడు. స్వాతంత్ర్య సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. సుందరయ్య భార్య కూడా సీపీఐ–ఎంలోని ముఖ్య నాయకురాలు. తెలంగాణ ప్రజల పోరాటం – దాని పాఠాలు, విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు, నివేదికలు రాశాడు గొప్ప కమ్యూనిస్టు నాయకుడు అన్నారు. పార్లమెంటు సభ్యునిగా సుదీర్ఘ కాలం పనిచేశాడు, ఆ సమయంలో పార్లమెంటుకు కూడా సైకిల్ మీద వెళ్లి ఆదర్శ కమ్యూనిస్ట్ పార్టీ నేతగా మన్ననలు పొందాడు. నిజాం పాలన కాలంలో సాగిన తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం ఒక ముఖ్యమైన ఘట్టం. ఆ పోరాటానికి నాయకత్వం వహించిన వాళ్లు లో ముఖ్యులు సుందరయ్య. ఆ పోరాటం చివరి దశలో 1948 నుండి 1952 వరకు సుందరయ్య అజ్ఞాతంలో గడిపాడు. భూస్వామి విధానాలకు వ్యతిరేకంగా జాగిరిదారులకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన కమ్యూనిస్టు ఉద్యమ నేత అని అన్నారు. ఆ పోరాటంలో 10 లక్షల ఎకరాలు పేదలకు పంపిణీ చేశారని గుర్తు చేశారు పేదల ఆకలి తీర్చేందుకు అంబలి కేంద్రాలను ఏర్పాటు చేశారని అన్నారు. పేదల నిత్యవసర అవసరాలు తీర్చేందుకు పట్టణం నుండి తన సైకిల్ పై నిత్యవసర వస్తువులు తెచ్చి గ్రామంలో పేదలకు పంపిణీ చేసేవారు అన్నారు. పేదల కోసం ఆసుపత్రి ఏర్పాటు చేశారని, యువకుల కోసం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారన్నారు. 1930 లోనే సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసి కుల వివక్షత వ్యతిరేకంగా పోరాడారన్నారు, ప్రజల భాగస్వామ్యంతో బందరు కాల్వ పూడిక తీసి రైతులకు మేలు చేశారన్నారు. ఆనాడే కూలి సంఘం,కర్షక సంఘం, కార్మిక సంఘాలను స్థాపించారని గుర్తు చేశారు. చివరి శ్వాస వరకు అను నిత్యం పేదప్రజల కోసం పోరాడిన సుందరయ్య పోరాట స్ఫూర్తిని పునికిపుచ్చుకొని కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి,పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కంది కొండ రాజు బేంబెలి మలహల్ రావు, కలకోట అనిల్, ఎండీ ఫరిదా, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి,రుద్రరపు లక్ష్మి నాయకులు జగన్నాథం కార్తీక్, గణిపాక ఇంద్ర,యాక లక్ష్మి, ఎల్లయ్య, సంతోష్, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ గడ్డం వంశీకృష్ణ కు ప్రోటోకాల్ అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలి

**సరస్వతి పుష్కరాలలో ఆహ్వానించ కుండా అవమానపరిచినందుకు ఉద్యమిస్తాం**

**దళిత హక్కుల పోరాట నాయకులు ఉప్పల శాంతి కుమార్**



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, మే 19 :** సరస్వతి పుష్కరాలలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కు ,ప్రోటోకాల్ అమలు చేయకుండా అవమాన పరచడం పట్ల, దళిత హక్కుల పోరాట నాయకులు నిరసన వ్యక్తం చేశారు.ప్రభుత్వ పరంగ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో ఫోటోలు పెట్టకుండా ,అవమానించిన దేవాదాయ శాఖ అధికారులు పై చర్యలు తీసుకోవాలని, మోత్కూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు దళిత హక్కుల పోరాట నాయకులు ఉప్పుల శాంతి కుమార్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.తెలంగాణ దళిత సమాజానికి జరిగిన అవమానం అని, ముమ్మాటికి అగ్రకులాల అహంకారంగా పరిగణిస్తున్నాం అన్నారు . ప్రోటోకాల్ లేకుండా ఫ్లెక్సీలలో పెట్టకుండా అవమానించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని చీఫ్ సెక్రటరీ , ఎండోమెంట్ ఉన్నతాధికారులను విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ఎంపీ స్థాయి దళిత ప్రజా ప్రతినిధులను వివక్షత చూపించడం పై దళిత సంఘాలుగా తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. జరిగిన పొరపాటున సవరించి ఈ నెల 26 వరకు జరిగే సరస్వతి పుష్కరాలలో స్థానిక ఎంపీని గౌరవంగా పిలిచి ప్రోటో కాల్ ను పాటించాలని ,రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులు జరిగిన పొరపాటున సవరించి మరల దళిత బహుజన ప్రజాప్రతినిధులపై ఇలాంటి అవమాన కర సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత కుల పోరాట నాయకులు, విద్యార్థి నాయకులు సి హెచ్ వంశీ కుమార్, చరణ్ ధనుష్, రాంపాక చందు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్ లో వీరబ్ర హ్మేంద్రస్వామి శోభయాత్ర



**ముధోల్:19మే(తెలంగాణ సేన న్యూస్.) :** మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి శోభయాత్రను గ్రామస్తులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రతిఏటా ఆనవాయితీగా ఎడ్ల బండ్ల పై ప్రత్యేకంగా అలంకరించి వీరబ్రహ్మేంద్ర స్వామి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ప్రధాన వీధుల గుండా శోభయాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా భజన దిండులచే శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర పై పాటలను పాడుతూ భజనలను చేశారు. ఈ యేడు వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పుష్కలంగా పండాల ని కోరుకున్నారు.ప్రతి సంవ త్సరం వీరబ్రహ్మేంద్రస్వామి శోభాయాత్రను ఆయా నిర్వహించడం జరుగుతుం దన్నారు. అనంతరం కోలీ గల్లి హనుమాన్ ఆలయం వద్ద అ న్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# పేద విద్యార్థికి ఆర్థిక సహాయం

**బైంసా/మే 19/తెలంగాణ సేన న్యూస్ :** పట్టణంలోని ఏపీ నగర్ కాలనీకి చెందిన వాగ్మాల కిరణ్ అనే విద్యార్థి ఉష క్రీడల్లో జాతీయ స్థాయికి ఎంపికయ్యారు, ఈనెల 26 నుండి 31 వరకు తమిళనాడులో నిర్వహించే పోటీల్లో పాల్గొనాల్సి ఉన్న నేపథ్యంలో పోటీల్లో పాల్గొనేందుకు ఆర్థిక స్తోమత లేదని తెలుసుకున్న స్థానిక కాలనీవాసులు విద్యార్థికి సోమవారం ఆర్థిక సహాయాన్ని అందించారు, మరిన్ని ఖర్చులు అవసరం ఉన్న నేపథ్యంలో విద్యార్థిని ప్రోత్సహించేందుకు దాతలు సహకరించగలరని విద్యార్థి తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు ఫోన్ పే 97036168244 శానే సురేష్ నంబర్ కు తోచినంత సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## డబల్ బెడ్ రూమ్ లను వెంటనే అర్హులకు అందజేయాలి




**నిర్మల్ /మే 19/తెలంగాణ సేన న్యూస్ :** నర్సాపూర్ మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేసి, గ్రామంలో నిష్పక్షపాత సర్వే నిర్వహించి అర్హులైన పేదలకు అందజేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జే రాజు డిమాండ్ చేశారు. సోమవారం నిర్మల్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదల ఇంటి కలలు సహకారం చేయడానికి నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ కాకుండా మిగిలి ఉన్నాయి.అవి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నా ,పట్టించుకునే నాథుడు కరువయ్యారు.మరో వైపు అనేకమంది పేదలు కిరాయి ఇండ్లలో ఉంటూ, కూలీ చేస్తూ, ఇరుకు గదుల్లో నివసిస్తూ వేలాది రూపాయలు కిరాయి చెల్లిస్తున్నారు.ఆర్థికంగా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే గ్రామంలో నిష్పక్షపాత సర్వే నిర్వహించి అర్హులైన పేదలకు అందజేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో నిరవధిక ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ వాసులు సునీత,మలైకా, రాణి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కు వినతిపత్రం అందజేత



**ముధోల్:19మే(తెలంగాణ సేన న్యూస్) :** మండలంలోని బోరిగాం గ్రా మంలో బుద్ధుని విగ్రహాన్ని ఏ ర్పాటు చేయాలని భారతీయ బౌద్ధమహాసభ నాయకులు, దళిత సంఘాల ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ శ్రీకాంత్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవలే విగ్రహాల ఏర్పాట్లు ఇరువర్గాల మధ్య రాళ్లదాడిలో దళితులపై చేయడం ఎంతవరకు సమం జసం అన్నారు. బోరిగాం గ్రామంలో బుద్ధుని విగ్రహాన్ని దళిత సంఘాల నాయకులు అనుకున్న స్థలంలోనే ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు.లేనియెడల భారతీయ బౌద్ధమహాసభ, దళిత సం ఘాల ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ నాయకులు దళిత సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



**నిర్మల్ /మే 19/ తెలంగాణ సేన న్యూస్ :** ప్రజావాణిలో వచ్చిన ప్రజల దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను స్వయంగా ఆమె స్వీకరించారు. రైతు రుణమాఫీ, వైద్యం, విద్య, వ్యవసాయం, భూ వివాదాలు, డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం, రేషన్ కార్డుల మంజూరు, పింఛను, తదితర సమస్యల పరిష్కారానికి ప్రజలు దరఖాస్తులు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శాఖలవారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని స్పష్టం చేశారు. పరిష్కార వివరాలను దరఖాస్తుదారులకు అందించడంతో పాటు, సంబంధిత ఫైళ్లలో స్పష్టమైన రిమార్కులు చేర్చాలని ఆదేశించారు. అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రారంభించిన టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని కలెక్టర్ తెలిపారు. ఫోన్ ద్వారా వచ్చిన అర్జీలను నమోదు చేసి, వాట్సాప్ ద్వారా రసీదు పంపే విధానాన్ని అమలు చేశారు. జిల్లా లో రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన దరఖాస్తుల పరిశీలనను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ నెలాఖరులోగా అర్హుల గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయాలని, మండల ప్రత్యేకాధికారులు మండల స్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వసతుల పరిశీలన, బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించడం, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల చేరిక పెంచే చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ లో ఘనంగా హనుమాన్ మండల పూజ



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపూర్ గ్రామానికి చెందిన బోయిని రామచంద్రం, లతా దంపతులు, సోమవారం గజ్వేల్ లో హనుమాన్ స్వామి ఆధ్వర్యంలో హనుమాన్ మండల పూజ నిర్వహించి రుద్రాభిషేకం, విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి, హనుమాన్ స్వాములకు మహా అన్న ప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా నాయిని ప్రతాప్ రెడ్డి స్వామి మాట్లాడుతూ హనుమాన్ స్వామి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని హనుమాన్ మాల ధారణ శ్రేష్టమని హనుమాన్ మాలధారణ వల్ల కోరిన కోరికలు నెరవేడుతాయని ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు అష్టైశ్వర్యాలు కలుగుతాయని అన్నారు, బోయిని రామచంద్రం, లతా దంపతులు మండల పూజా కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించి హనుమాన్ స్వాములకు తీర్థ ప్రసాదాలు మహా అన్నప్రసాదం అందజేయడం అభినందనీయమని ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని దైవ నామస్మరణ తోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో బోయిని లింగం, సత్తమ్మ, బోయిని భూపాల్ కవిత,అక్షయ, పూజ, లక్ష్మి, చందు, నివేష్, , శ్రీను, శ్యామల, ఎల్లం, మంగ, ప్రసాద్, చిట్టి, ప్రశాంత్,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క




**ములుగు తెలంగాణ సేన :** నిన్న రాత్రి మేడారం వన దేవతలను దర్శించుకొని తిరిగి వస్తుండగా ఆగి ఉన్న ట్రాక్టర్ ను ఇసుక లారీ ఢీకొనగా ఇద్దరు మృతి చెందడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ ధనసూయ సీతక్క ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులను అప్రమత్తం చేసి ప్రమాదం గల కారణాలను అడిగి తెలుసుకున్నారు గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేస్తూ పోలీస్ అధికారులు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధిక వేగం తో వెళ్తున్న వాహనాలను నియంత్రించి ప్రమాదాలను అరికట్టాలని సూచించారు.గాయపడిన వారిఆరోగ్య పరిస్థితి పై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు.

# సంపాదకీయం

## తెంపరి ట్రంప్‌తో తిప్పలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విదేశీ గడ్డపై నుంచి చేస్తున్న ప్రకటనలు మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సొంత గడ్డపై ఆత్మరక్షణలో పడేస్తున్నాయి. ట్రంప్ ప్రకటనలతో అమెరికా మనకు మిత్ర దేశమా? శత్రు దేశమా? అని తేల్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. మొదటి పర్యాయం అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ మన దేశానికి మిత్రుడిగా వ్యవహరించగా, రెండో పర్యాయం మాత్రం అనుకూల శత్రువుగా మారిపోయారు. ఆయన ప్రకటనలు దేశ ప్రయోజనాలకే కాకుండా ప్రధాని మోదీ రాజకీయ ప్రయోజనాలకు కూడా ముప్పుగా పరిణమిస్తున్నాయి. పహల్గాం దారుణం తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో మోదీ ప్రతిష్ఠ ఇంటా బయటా పెరిగింది. ఈ నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్ హఠాత్తుగా ఆగిపోవడం, ఇందుకు సంబంధించిన ప్రకటనను భారత్, పాకిస్థాన్‌లు అధికారికంగా చేయకముందే రెండు దేశాల మధ్య రాజీ కుదిరిందని డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో దేశ ప్రజలు నివ్వెరపోయారు. రెండు దేశాల మధ్య అమెరికా దౌత్యపరంగా రాజీ కుదిర్చితే కుదర్చవచ్చునుగానీ, ఆ విషయాన్ని ఆయా దేశాలు ప్రకటించక ముందే ట్రంప్ తన 'ట్రూత్' ఖాతా ద్వారా ప్రకటించడంతో మన ప్రధాని మోదీ ప్రతిష్ఠకు మచ్చ ఏర్పడింది. అప్పటి నుంచి ట్రంప్ వరుసగా చేస్తున్న ప్రకటనలు మన దేశ ప్రయోజనాలకు ముప్పుగా పరిణమించాయి. భారత్‌తో పోల్చితే చైనా వైపే ట్రంప్ చూడటం దిగ్భ్రాంతి కలిగిస్తోంది. అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మన ప్రధాని మోదీని తెలివైనవారు అని ప్రశంసించిన ట్రంప్ ఇప్పుడు చేస్తున్న ప్రకటనలతో మోదీని ఇబ్బందుల్లోకి నెడుతున్నారు.


**సత్తా చాటిన 'సిందూర్'.. అంతలోనే!**

ఆపరేషన్ సిందూర్‌తో భారత్ తన సైనిక పాటవాన్ని ప్రపంచానికి తెలియజేసింది. అంతర్జాతీయ సరిహద్దులను అతిక్రమించకుండానే మన శత్రు దేశమైన పాకిస్థాన్‌లో ఉగ్రవాదులను మట్టుబెట్టడమే కాకుండా, ఆ దేశ వైమానిక స్థావరాలను కూడా ధ్వంసం చేయగలిగాం. అదే సమయంలో పాక్ ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్‌లు మన దేశంలో నష్టం చేయకముందే వాటిని కూల్చివేశాం. దీంతో పాక్‌పై మనది పైచేయి అయింది. పహల్గాం తర్వాత పాక్‌పై పగ ప్రతీకారాలతో రగిలిపోయిన దేశ ప్రజలకు ఈ పరిణామం ఊరటనిచ్చింది. ఈ దశలో భారత్%-%పాక్ మధ్య యుద్ధం ముదురుతుందన్న భావన ఏర్పడింది. అయితే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హఠాత్తుగా చేసిన ప్రకటనతో మన దేశ ప్రజలు నిశ్చేష్టులయ్యారు. ఈ ఆధునిక యుగంలో యుద్ధాలు వాంఛనీయం కాదు. ఎంత జటిలమైన సమస్యనైనా చర్చలు, సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవచ్చు. అందునా, అణ్వాయుధాలు కలిగి ఉన్న రెండు దేశాల మధ్య పూర్తి స్థాయి యుద్ధం జరిగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. ఇలాంటి సందర్భాలలో ఉభయులకూ కావల్సిన దేశాలు మధ్యవర్తిత్వం నెరపడం కొత్తకాదు. అయితే యుద్ధరంగంలో తలమునకలై ఉన్న దేశాలతో నిమిత్తం లేకుండా రాజీకి చొరవ తీసుకున్న దేశాధినేతే ప్రకటన చేయడం ఇబ్బందిగా మారింది. అగ్రరాజ్యం మోచేతి కింద నీళ్లు తాగుతూ బతికే దేశాల విషయంలో ఇలా జరిగితే జరగవచ్చుగానీ, ప్రపంచంలోనే తృతీయ ఆర్థిక శక్తిగా ఎదగడానికి పరుగులు తీస్తున్న భారత్‌వంటి దేశం విషయంలో మన ప్రమేయం లేకుండా ప్రకటన రావడం అవమానకరంగా దేశ పౌరులు భావిస్తున్నారు. యుద్ధానికి సంబంధించిన రాజీ ప్రకటనతో ఆగిపోకుండా ట్రంప్ తన వరుస ప్రకటనలతో మన నాయకత్వాన్ని మరింత ఇబ్బందికర స్థితిలోకి నెట్టారు. చైనాపై అడ్డగోలుగా వేసిన పన్నులను తిరిగి పూర్వ స్థితికి తీసుకువస్తున్నట్టు ప్రకటించిన ట్రంప్, భారత్ విషయంలో మాత్రం పన్నులు తగ్గించేది లేదని ప్రకటించారు. ఉభయ దేశాల మధ్య వాణిజ్య చర్చలు జరుగుతుండగానే అమెరికా నుంచి దిగుమతి చేసుకొనే వస్తువులపై జీరో టాక్స్ అమలుకు భారత్ అంగీకరించిందని ప్రకటించడం ద్వారా ట్రంప్ మరోసారి మన ప్రధాని మోదీని ఆత్మరక్షణలోకి నెట్టారు. అంతటితో ఆగకుండా 'యాపిల్' కంపెనీ తన ఐఫోన్ల ఉత్పత్తిని భారత్‌లో చేపట్టకూడదని తాను ఆ సంస్థను కోరానని మరో బాంబు పేల్చారు. ఈ ప్రకటనలన్నీ భారత్ ప్రయోజనాలకు విరుద్ధమైనవే.

**ట్రంప్ తీరే వేరు...**

మామూలుగా అయితే దేశాధినేతలు హుందాగా ప్రవర్తిస్తారు. ఇతర దేశాల ఆంతరంగిక వ్యవహారాలతో పాటు వాణిజ్యపరమైన అంశాలపై బహిరంగంగా ప్రకటనలు చేయరు. ఆయా దేశాలతో అవగాహన లేదా ఒప్పందాలు కుదిరినప్పుడు సంబంధిత శాఖల ద్వారా అధికారిక ప్రకటనలు చేయిస్తారు. అయితే, డొనాల్డ్ ట్రంప్ స్టయిలే వేరు. రెండవ పర్యాయం అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ఆయన తానొక అగ్రరాజ్యాధి నేతలా కాకుండా సాదాసీదా నాయకుడిగా ఎడాపెడా ప్రకటనలు చేస్తూ నోటికి పని చెబుతున్నారు. వాణిజ్య పన్నులకు సంబంధించి ఆయన చేసిన ప్రకటనలతో ప్రపంచ దేశాలు దిగ్భ్రాంతికి గురయ్యాయి. స్వదేశంలో కూడా ట్రంప్‌పై వ్యతిరేకత పెరిగింది. భారత్%-%పాక్ ప్రధానమంత్రులు కలిసి కూర్చొని డిన్నర్ చేస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని ట్రంప్ తన వాచాలత్వం ప్రదర్శించారు. దాయాదుల మధ్య పోరు ఈనాటిది కాదు. ఇద్దరు ప్రధానులూ కూర్చొని భోజనం చేసినంత మాత్రాన పరిష్కారమయ్యే వైషమ్యాలా ఇవి? ప్రధానులు సరే అనుకున్నప్పటికీ 140 కోట్ల మంది భారతీయులు, 25 కోట్ల మంది పాకిస్థానీలను సంతృప్తిపరచడం సాధ్యమా? ఇలాంటి క్లిష్టమైన అంశాలను కూడా ట్రంప్ తేలికగా తీసుకోవడం ఆశ్చర్యంగా ఉంది. యావత్ ప్రపంచానికే తనను నాయకుడిగా ప్రకటించుకోవాలన్న దుగ్ధతోనే బహుశా ట్రంప్ ఇలా ప్రవర్తిస్తున్నారేమో తెలియదు. ఐదు దశాబ్దాల క్రితమే మన ప్రధాని ఇందిరాగాంధీ అమెరికా ఆధిపత్య ధోరణిని తిరస్కరించారు. అప్పటితో పోల్చితే భారత్ ఇప్పుడు ఆర్థికంగా, సైనిక పరంగా ఎన్నో రెట్లు బలపడింది. ఈ దశలో జనాభా పరంగా కూడా ద్వితీయ స్థానంలో ఉన్న భారత్‌ను సామంత రాజ్యంగా పరిగణించాలని అగ్రరాజ్యాధినేత భావించడాన్ని మన దేశ పౌరులు జీర్ణించుకోలేకపోతున్నారు. అమెరికాతో వాణిజ్య సంబంధం లేకపోతే ప్రపంచ దేశాలు మనుగడ సాగించలేవు అన్నట్టుగా ట్రంప్ తెంపరితనం ప్రదర్శిస్తున్నారు. ఇంతా చేస్తే అమెరికా జనాభా 35 కోట్లు మాత్రమే. 140 కోట్ల జనాభా ఉన్న దేశాన్ని 35 కోట్ల జనాభా ఉన్న అమెరికా వాణిజ్యపరంగా నియంత్రించాలని అనుకోవడం ఏమిటి? అని మన దేశ ప్రజలు సహజంగానే ప్రశ్నిస్తున్నారు. భారత్ విషయంలో ట్రంప్ వైఖరి మారడానికి కారణాలు తెలియాల్సి ఉంది. చైనాకు ఇస్తున్న ప్రాధాన్యత కూడా మనకు ఇవ్వకపోవడంపై భారతీయులు ఆగ్రహంగా ఉన్నారు. యుద్ధం ఆపేయకపోతే మీ రెండు దేశాలతో వాణిజ్య సంబంధాలను తెగదెంపులు చేసుకుంటానని బెదిరించడంతో... పాక్‌తో పాటు భారత్ కూడా దారికి వచ్చిందని ట్రంప్ చెప్పుకొంటున్నారు. ఈ ప్రకటనతో మన విదేశాంగ శాఖ విభేదించింది. నిజంగా కూడా అమెరికాతో వాణిజ్య సంబంధాలు లేకపోతే మన దేశం మనుగడ సాగించలేదా? ఈ విషయమై నిజానిజాలను ప్రజలకు తెలియజేయాల్సి ఉంది. అమెరికా అధ్యక్షుడిగా ఎవరున్నా తమ దేశ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తారు. అది సహజం కూడా. ఈ క్రమంలోనే మిత్ర దేశాలకు అవసరమైన ఆర్థిక, ఆయుధ సహకారాన్ని అమెరికా అందిస్తూ వస్తోంది.

## మేధావుల గొంతులో ఆర్బీఐ వెలక్కాయ




తెలంగాణలో మేధావులు అనబడేవారు ఏ విషయం గురించి ఏమంటారా అని సమాజం ఎదురుచూస్తుంటుంది. ఆ విధంగా, 2014-15 నుంచి 2023-24 మధ్య పదేండ్ల కాలంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి విషయమై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తన హ్యాండ్‌బుక్‌లో కొద్దిరోజుల క్రితం పేర్కొన్న వివరాల గురించి వారు ఏమంటారోనని కూడా సమాజం ఆసక్తిగా ఎదురుచూస్తూనే ఉండి ఉంటుంది. కానీ, కనీసం ఇంతవరకైతే వారి నుంచి ఎటువంటి వ్యాఖ్యానాలు వినిపించలేదు. హ్యాండ్‌బుక్ చెప్పిన లెక్కలను ఇంకా పరిశీలిస్తున్నారో, లేక వారి మౌనానికి మరేదైనా కారణం ఉందో తెలియదు. "రిజర్వ్ బ్యాంక్ నివేదికపై మేధావుల అభిప్రాయాలను సమాజం తెలుసుకోవాలనుకోవటానికి సాధారణమైన ఆసక్తి మాత్రమే గాక ఒక ప్రత్యేక కారణం ఉన్నది. పైన పేర్కొన్న పదేండ్ల కాలంలో పాలించిన బీఆర్ఎస్ కాలంలో చాలా అభివృద్ధి జరిగిందని ఆ పార్టీ చెప్తుండగా, జరిగిందంతా సర్వనాశనం, ఆర్థిక విధ్వంసం, అంతా అప్పుల కుప్ప, యాభై ఏండ్లు వెనుకకుపోవటమని కాంగ్రెస్ విమర్శిస్తూ వస్తున్నది. ప్రజల స్వానుభావాలు ఏమిటన్నది అట్లుంచితే, ఇటువంటి పరస్పర విరుద్ధ ప్రచారాలు వారిలో కొందరికి అయోమయాన్ని సృష్టించాయి. అట్లాంటి పరిస్థితి తలెత్తినప్పుడు, తటస్థులుగా, సమాజం పక్షాన నిలిచేవారిగా, స్వతంత్ర పరిశీలనలు చేసి ప్రజలకు వాస్తవాలను తెలియజేసే బాధ్యత మేధావులు అనబడే వారిపై ఉంటుంది. తమ నుంచి సమాజం ఆశించేది అదే. ఆ పని చేయనప్పుడు వారి ఉనికికే అర్థం ఉండదు. లేదా వారు కపటపు మేధావులనే పేరు తెచ్చుకుంటారు. కనుక, మేధావి బృందాలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుంటూ, రిజర్వ్ బ్యాంక్ నివేదికపై రాగల రోజులలోనైనా తమ ఆలోచనలను వెల్లడించగలరని ప్రజలు ఆశిస్తారు. అయితే, గత పదేండ్లుగా వారి రికార్డులను గమనించినప్పుడు మాత్రం అటువంటి ఆశాభావం అంతగా కలగటం లేదు. ఈ మాట అనేందుకు కొన్ని కారణాలున్నాయి. మొదటిది, బ్యాంక్ వారు పదేండ్ల లెక్కలన్నింటిని క్రోడీకరించి హ్యాండ్‌బుక్ రూపంలో ఇప్పుడు ప్రకటించి ఉండవచ్చు. కానీ, ఆ వివరాలు ఇప్పుడు అకస్మాత్తుగా వెలుగులోకి వచ్చినవి కావు. జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాలు ఆ కాలమంతా ఎప్పటికప్పుడు కండ్ల ఎదుట కనిపిస్తుండినవే. అప్పటి ప్రభుత్వం ప్రకటిస్తూ వచ్చినవే. అదిగాక, ఆర్బీఐ తరహాలోనే కేంద్ర ఆర్థిక శాఖ, ఇతర కేంద్ర మంత్రిత్వ శాఖలు, నీతి ఆయోగ్, పలు జాతీయ, అంతర్జాతీయ వేదికలు, ప్రైవేట్ వ్యాపారసంస్థల సంఘాలు, వాటి ప్రముఖులు చెప్తూ వచ్చినవే. ఈ సమస్తం కూడా నిజం కాదని ఒకవేళ మేధావులు భావించి ఉంటే తమ వైపు నుంచి స్వతంత్ర పరిశీలనలు చేసి వాస్తవాలేమిటో ప్రజల ముందు ఉంచవచ్చు. వారికి ఒకవైపు పబ్లిక్ డొమెన్‌లో డేటా కుప్పలుతెప్పలుగా ఉంది. మరొకవైపు క్షేత్రస్థాయి పరిశీలనలకు గ్రామాలు, పట్టణాలు ఎదురుగా ఉన్నాయి. కానీ, వారు అటువంటివేమీ ఎప్పుడూ చేయలేదు. మేధావుల రికార్డు అంటున్నవాటిలో ఇది ఒక అంశం కాగా, వారు మరొక అడుగు ముందుకువెళ్లి కాంగ్రెస్ ఏమి చెప్తే అది తలపై మోసుకుంటూ అప్పటి ప్రభుత్వంపై నానా ప్రచారాలన్నీ చేశారు. సంక్షేమం అరకొర అన్నారు, అభివృద్ధి శూన్యమన్నారు అప్పులు భయంకరంగా పెరిగాయన్నారు. కొందరు మహాశయులైతే, పరిస్థితి ఇంతకన్న ఉమ్మడి రాష్ట్రంలో బాగుండేదని, తెలంగాణ రాకపోయినా బాగుండేదేమోనని అనేంతవరకు వెళ్లా రు. ఇటువంటి గ్యాంగ్‌లో ఎవరెవరున్నారో అందరికీ తెలిసిందే గనుక ఆ పేర్లు ఇక్కడ రాయటం లేదు. మొత్తానికి ఇది రెండవ అంశం కాగా, ఈ బృందం మేధావులు గత ఎన్నికల్లో ఏకంగా కాం గ్రెస్ ప్రచార రథాలకు జెండాలూపే స్థాయికి పతనమయ్యారు. తమ తీరును తమ హక్కుల వేదికలకే చెందిన ఇతర ప్రముఖులు, సభ్యులు వ్యతిరేకించినా వెనక్కి తగ్గలేదు. ఇది మూడవ అంశం. చివరిదైన నాల్గవ అంశం, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంగా వారు తీసుకుంటూ వస్తున్న వైఖరి ఏమిటన్నది. వందరోజుల గడువుతో బాండ్ పేపర్లపై సంతకాలు చేసి ఇంటింటికీ తిరిగి పంచిన హామీల అమలు విషయంలో గాని, ఈ సరికి ఏడాది కాలం కూడా పూర్తయిన పరిస్థితిలో గాని, ఈ మధ్య కాలంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులు, పింఛన్లు, విద్య, వైద్యరంగాలు, సంక్షేమ హాస్టళ్లు, మానవహక్కులు, హైడ్రా, గిరిజనుల భూములు, ఛప్పన్నారు ఇతర హామీలు, నిరంతరం అసత్యపు మాటలు, బుకాయింపుల వంటి విషయాలలో గాని వీరు అసలేమైనా మాట్లాడారా? మాట్లాడితే ఏమిటన్నది ప్రశ్న. వీటన్నింటిలో రెండే రెండు మాత్రం చూద్దాం. వంద రోజుల గడువు హామీల గురించి ఆ తర్వాత కొన్ని నెలలు గడిచిన మీదట ఈ బృందంలోని ఒక ప్రముఖుడిని ఒక పాత్రికేయుడు ప్రశ్నించగా, తలదించుకుని నీళ్లు నములుతూ, వినిపించీ వినిపించని స్వరంతో, ఆర్థిక ఇబ్బందుల గురించి, గత ప్రభుత్వం మిగిల్చిన అప్పుల భారం గురించి మాట్లాడారు. అమలు చేయలేకపోవటానికి తన మేధావితనంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి సాకులు వెతికిపెట్టబూనారు. ఇక్కడ రెండు ప్రశ్నలు తలెత్తుతాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దివాళా తీసిందంటూ ఎన్నికల సమయంలో హోరెత్తించిన ప్రస్తుత పాలకులకు వారి మద్దతుదారులైన ఈ మేధావులకు, వాటి అమలుకు నిధులు కష్టమని అప్పుడు తెలియలేదా? పోతే, అప్పుల భారమన్న ప్రచారమే అబద్ధమని ఇప్పుడు ఆర్బీఐ రిపోర్టుతో తేలుతున్నప్పుడు, ఏలినవారు దిక్కులు చూస్తుండవచ్చుగాని ఈ ఘనమైన మేధావులు ఏమంటారు? ఇక రెండవ ది నిరుద్యోగుల సమస్య. జరుగుతున్నదానిని అదే మేధావితో ప్రస్తావించగా అదేవిధంగా నేల చూపు లు చూస్తూ, ఇది ప్రమాదకరంగా ఉంది, ఏమవుతుందోనని నసుగుతారు. మరొక మేధావి, ఏమి జరుగుతుందో చూసి వచ్చే ఎన్నికల సమయంలో మాట్లాడతామంటారు! ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు అసాధ్యమని వారికి ముందు తెలియదా? నిజాయితీ లేని వారిని అసలు మేధావులు అనవచ్చునా అనే మౌలికమైన సందేహాలు అట్లుంచితే, ప్రస్తుతం తెలంగాణ సమాజం ఎదుట గల రిజర్వ్ బ్యాంక్ హ్యాండ్ బుక్ గణాంకాల గురించి ఈ మేధావి గణాలు ఏమనేదీ వినాలని ఎంతో ఉత్సుకతగా ఉంది. అవి వారి గొంతులో పచ్చి వెలక్కాయ వలె మింగలేని, కక్కలేని విధంగా ఇరుక్కుని ఉన్నాయా? లేక , ఆ లెక్కలన్నీ తప్పంటూ తమ ప్రియమైన పార్టీని, ప్రభుత్వాన్ని ఏ విధంగా సమర్థించాలా అని మేధోమథనాలు చేస్తున్నారా? లేక కనీసం ఇప్పటికైనా నిజాయితీపరులుగా పరివర్తన చెంది తెలంగాణ ప్రజలకు నిజాలను చెప్తూ, తమ ఇంతకాలపు నిజాయితీరాహిత్యానికి క్షమాపణలు ప్రకటిస్తారా? ఆర్బీఐ నిర్ధారించిన వివరాలనేకం ఇదే పత్రిక లో ఈ శని, ఆది, సోమవారాలలో వెలువడినవే అయినందున, అవి ఇక్కడ మళ్లీ రాయవలసిన అవసరం ఉందని భావించటం లేదు. అయినప్పటికీ కొండగుర్తుల వలె రెండు మాటలు చెప్పుకోవాలంటే, ఏడు లక్షల కోట్ల అప్పులనేవి తప్పు లెక్క, అది మూడు లక్షల చిల్లర మాత్రమేనన్న వాస్తవంతో సహా అనేక విషయాలు, ఆర్థిక పరిస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వపు సోకాల్డ్ శ్వేతపత్రంపై అసెంబ్లీ చర్చ సందర్భంగా మాజీ ఆర్థికమంత్రి హరీశ్‌రావు వెల్లడించినవే. అట్లా వివిధ రంగాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వాన సాధించిన అభివృద్ధి లెక్కలన్నింటికి కూడా బీరుపోని తీరులో ఇప్పుడు రిజర్వ్ బ్యాంక్ తన ఆమో ద ముద్రను వేసిందన్నది ఈ మేధావులు తమ రెండు కళ్ళూ తెరుచుకొని చూస్తారా? వంద రోజుల గడువు హామీల గురించి ఆ తర్వాత కొన్ని నెలలు గడిచిన మీదట ఈ బృందంలోని ఒక ప్రముఖుడిని ఒక పాత్రికేయుడు ప్రశ్నించగా, తలదించుకుని నీళ్లు నములుతూ, వినిపించీ వినిపించని స్వరంతో, ఆర్థిక ఇబ్బందుల గురించి, గత ప్రభుత్వం మిగిల్చిన అప్పుల భారం గురించి మాట్లాడారు. అమలు చేయలేకపోవటానికి తన మేధావితనంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి సాకులు వెతికిపెట్టబూనారు.

## ప్రమాదంలో తెలంగాణ అస్తిత్వం



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేండ్లకు కాంగ్రెస్ పార్టీ 'మార్పు' పేరిట ప్రజలను ఏమార్చి అధికారాన్ని చేజిక్కించుకున్నది. ఏడాది అయితే కానీ కాంగ్రెస్ పార్టీ తమను మోసం చేసిందనే విషయం ప్రజలకు తెలియలేదు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి అన్నీ విఫల ప్రయోగాలే. తెలంగాణ ఉద్యమంలో ఏనాడూ పాల్గొన్న చరిత్ర ఆయనకు లేకపోగా, ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన చరిత్ర తనది. ఇక పాలనా విషయానికి వస్తే కనీసం మంత్రిగా చేసిన అనుభవం కూడా లేదు. ఉద్యమంలో తెలంగాణ వ్యతిరేకులతో అంటకాగిన ఆయనకు తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలు ఏ మాత్రం తెలియవనేది నూటికి నూరుపాళ్లు నిజం. అందుకే, ఆయన సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే తెలంగాణ అస్తిత్వం ప్రమాదంలో పడ్డది. అందులో భాగమే తెలంగాణ అధికారిక చిహ్నంలో కాకతీయ తోరణాన్ని, చార్మినార్‌ను తొలగించే ప్రయత్నం చేయడం. 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించినప్పటి నుంచి తొలి తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సంస్కృతీ సంప్రదాయాలకు పెద్దపీట వేసింది. బోనాలు, బతుకమ్మ వంటి తెలంగాణ పండుగలకు ప్రాముఖ్యం ఇచ్చింది. అంతేకాదు, తెలంగాణ వంటలు సైతం ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తెలంగాణ కట్టూ బొట్టు ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. హైదరాబాద్ అంటే మొదటగా గోల్కొండనే గుర్తుకువస్తుంది. అలాంటి గోల్కొండ కోట మీద భారతీయ త్రివర్ణ పతాకం జెండా రెపరెపలాడింది. ఉద్యమ నాయకుడు కేసీఆర్ తెలంగాణ కోసం బయల్దేరితే ప్రజలు ఆయన వెన్నంటే నడిచారు. విధిలేక అన్ని రాజకీయ పార్టీలు 'జై తెలంగాణ' అని నినదించక తప్పనిసరి పరిస్థితి నెలకొన్నది. ఆ సమయంలోనే ఉద్యమకారులు, రాజకీయవేత్తలు, మేధావులు కలిసి 'తెలంగాణ తల్లి'ని రూపొందించారు. అయితే తెలంగాణ తల్లి తలపై కిరీటంతో పాటు ఒక చేతిలో మక్కజొన్న కంకి, మరో చేతిలో బతుకమ్మను ఏర్పాటుచేశారు. ఆ తల్లిని చూస్తే యువతలో రక్తం ఉరకలెత్తింది. ఆ తల్లి రూపం ఒక చైతన్య దీపికగా నాటి పోరాటానికి స్ఫూర్తిగా నిలిచింది. అలాంటి తెలంగాణ తల్లి రూపాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చడం ప్రజలను ఏమార్చడమే. పైగా కొత్తగా రూపొందించిన తెలంగాణ తల్లి నుంచి తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక అయిన బతుకమ్మను వేరు చేయడం నిజంగా సిగ్గుచేటు. ఏ వ్యక్తి అయినా తమ తల్లిని గొప్పగా చూడాలనే తపిస్తాడు కానీ, హీనంగా చూడాలని కోరుకోడు. తల్లి వైభవంగా కనిపిస్తే ఆ కుటుంబం సుభిక్షంగా వర్ధిల్లుతున్నట్టే లెక్క. అట్లా ఉన్న తెలంగాణ తల్లి రూపాన్ని మార్చి తెలంగాణ అస్తిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాదంలో పడేసింది. నేటి తెలంగాణ తల్లి పట్టుచీరలో కాకుండా ముతకచీరలో ఉన్నది. ప్రపంచ ప్రసిద్ధి చెందిన, తెలంగాణకు గర్వకారణమైన పోచంపల్లి, గద్వాల్ పట్టుచీరలు కట్టుకునే అర్హత మన తెలంగాణ తల్లికి లేదా? ఇది చేనేత పరిశ్రమలను, మన నేతన్నలను అవమానపరిచినట్టు కాదా? బతుకమ్మ లేని తెలంగాణ తల్లిని ప్రజలు ఆమోదించలేకపోతున్నారు. అంతేకాదు, 'జయ జయహే తెలంగాణ' పాటను ఒక ఆంధ్రా ప్రాంతానికి చెందిన సంగీత దర్శకుడితో, అది కూడా ఒక సినీ పాట తరహా రాష్ట్రగీతంగా ప్రకటించ డం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇది లా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా నిర్వహించిన విజయోత్సవాలు చూసిన తర్వాత తెలంగాణ ఆనవాళ్లు క్రమంగా కనపడకుండా పోతాయేమోనన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి. రాష్ట్రంలోని ప్రజలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే విజయోత్సవాల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం సంబురాలు చేసుకోవడమే విడ్డూరం అంటే, వేదికలపై గాయకులతో సినిమా పాటలు పాడించటం ఆంధ్రప్రదేశ్‌లోని రికార్డు డ్యాన్స్ సంప్రదాయాలను చూసినట్టే ఉన్నది. అంతేకాదు, ఈ సంబురాలు తెలంగాణ సంస్కృతిని అవమానించినట్టుగా ఉన్నాయి. కాబట్టి తెలంగాణ సమాజం జాగృతమై కాంగ్రెస్ నేతల కుట్రలు, కుతంత్రాలను తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఉద్యమ సారథి, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని వింత పోకడలకు పోతున్న సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ఆనవాళ్లను కనుమరుగు చేయడానికి ప్రయత్నిస్తున్నారనడంలో సందేహం లేదు. ఆయన పాలన తెలంగాణ అస్తిత్వానికే ప్రమాదం తెచ్చేలా ఉన్నది. తెలంగాణ ప్రజలు అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు మళ్లీ ఉద్యమ బాట పట్టాల్సిన అవసరం వస్తుందేమో.

## ఇంకెన్నాళ్లు రైతుల నిర్బంధం?

చట్టం ముందు అందరూ సమానమే. ఈ సంగతి ఎన్నో న్యాయ పోరాటాల్లో నిగ్గుదేలిన సంగతి తెలిసిందే. కానీ, సమానత్వం అనేది చట్టానికి భాష్యం చెప్పే తీర్పరి వ్యవస్థ మీద కొంత, దానిని ప్రభావితం చేసే ప్రభుత్వ వ్యవస్థల మీద కొంత ఆధారపడి ఉంటుంది. ఆ రెండింటి ప్రభావంతో కొన్నిసార్లు హెచ్చుతగ్గులు కనిపిస్తుంటాయి. ముఖ్యంగా బెయిలు విషయంలో ఇది ప్రస్ఫుటంగా కనిపిస్తుంటుంది. నెలరోజులకు పైగా జైలులో మగ్గుతున్న లగచర్ల రైతుల విషయంలో ఈ వ్యత్యాసం మరోసారి మన ముందుకువచ్చింది. సర్కారు వెన్నుపోటు పొడిచిందనే ఆగ్రహంతో తిరగబడ్డందుకు నెల రోజులకు పైగా 24 మంది రైతులు కటకటాల వెనుక బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న సంగతి తెలిసిందే. మొన్నకు మొన్న ఓ రైతు ఖైదీకి గుండెజబ్బు వస్తే పశువులను సంతకు తోలినట్టు సంకెళ్లు వేసి దవాఖానకు తరలించిన దృశ్యం మనం మరచిపోలేం. నిర్బంధంలో వారు ఎదుర్కొంటున్న దుర్భర స్థితిని అది కండ్లకు కట్టింది. రైతులు తమ వద్దకు వచ్చిన అధికారులపై కోపం చూపారు. కానీ, అసలు సిసలు కారకులైన ప్రభుత్వ పెద్దలు మాత్రం తమ ఎజండాను తెరవెనుక నుంచి నడిపిస్తూనే ఉన్నారు. దాడి వల్ల సమస్య తీరకపోగా కేసులు మెడకు చుట్టుకొని రైతుల బతుకు నరకమైపోయింది. రైతుల కుటుంబాల పరిస్థితి ఎక్కే మెట్లు, దిగే మెట్లు అన్నట్టుగా తయారైంది. బెయిలు ఇవ్వడం తప్పనిసరి, జైలుకు పంపడం అనేది మినహాయింపుగా ఉండాలని సుప్రీంకోర్టు పదే పదే చెప్తున్నది. ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కేసులోనూ, ప్రొఫెసర్ సాయిబాబా కేసులోనూ ఇదే సంగతిని పునరుల్లేఖించింది. ఈ లగచర్ల రైతుల బెయిలు కోసం ఎంతగా ప్రయత్నిస్తున్నా లభించడం లేదు. ప్రముఖులు ఇలా వెళ్లి అలా తిరిగివస్తారు. కానీ,



అమాయకులైన అన్నదాతలు మాత్రం దిక్కులేని పక్షుల్లా జైలు గోడల వెనుక దిగులుగా గడుపుతున్నారు. పలుకుబడి కలిగిన వ్యక్తులకు బెయిలు ఇవ్వడంపై ఎవరికీ అభ్యంతరం ఉండదు. లగచర్ల రైతులకు ఎందుకివ్వడం లేదు అనేదే ప్రశ్న. రైతులు కేసును తారుమారు చేస్తారా? నీరవ్ మోదీలా, విజయ్ మాల్యాలా దేశం విడిచి పారిపోతారా? ఊరు దాటితే ఒడ్డున పడ్డ చేపలే కదా.. పోలీస్ స్టేషన్లో, కోర్టులో ధాటిగా మాట్లాడనైనా మాట్లాడలేరు. రేపు న్యాయస్థానం విచారణ జరిపి ఏ శిక్ష వేసినా ఎవరూ కాదనలేరు. దేనికైనా ముందు చార్జిషీటు దాఖలు కావాలి. కానీ, ప్రభుత్వం కుంటిసాకులతో సాగదీత ధోరణి అనుసరిస్తున్నది. బలమైన ఆధారాలుంటే చార్జిషీటు ఎందుకు దాఖలు చేయరనే వాదనలూ వినిపిస్తున్నాయి. తన అభీష్టాన్ని ప్రశ్నించి, ప్రతిఘటించినందుకు వీలైనన్ని రోజులు రైతులను జైల్లోనే మగ్గబెట్టాలనే మంకుపట్టుతో ప్రభుత్వం వ్యవహరిస్తున్నట్టు కనిపిస్తున్నది. ఇది ఏ మాత్రం క్షమార్హం కాదు. సామాజిక మాధ్యమాల్లోనూ దీనిపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. అంతా సమానమే కానీ, కొంతమంది కొంచెం ఎక్కువ సమానమన్న వ్యంగ్యోక్తికి అద్దం పట్టేలా తయారైంది లగచర్ల రైతుల కేసు. సర్కారు ఇప్పటికైనా తన మొండి వైఖరి మార్చుకొని బెయిలుకు మోకాలడ్డు పెట్టడం మానుకోవాలి. తాను వ్యవహరిస్తున్నది సామాన్యులైన రైతులతోననే సోయి తెచ్చుకుంటే మంచిది.

## తినే ఆహారమే కాదు ఈ అలవాట్లు కూడా పురుషుల్లో స్పెర్మ్ కౌంట్ తగ్గించేస్తాయట.. తస్మాత్ జాగ్రత్త సుమా..



తినే ఆహారానికి, స్పెర్మ్ కౌంట్ కి మధ్య సంబంధం ఉందా? అంటే అవును అని చెప్పాలి. ఈ రెండిటికి మధ్య సంబంధం తప్పకుండా ఉంది. సరైన ఆహారం తినకపోయినా, తప్పుడు ఆహారాలు తినడం వల్ల స్పెర్మ్ కౌంట్ తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. కనుక పురుషులు లైంగిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సరైన సమయంలో సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన స్పెర్మ్ కౌంట్‌ను నిర్వహించడానికి ఏమి తినాలో? ఏమి తినకూడదో డాక్టర్ సుదీప్ సమంత్ చెప్పిన విషయాలను గురించి ఈ రోజు తెలుసుకుందాం.. స్పెర్మ్ కౌంట్‌ను నిర్వహించడానికి లేదా పెంచడానికి మొదటి నియమం సరైన జీవనశైలి. అంటే ఏడు నుంచి ఎనిమిది గంటలు గాఢంగా నిద్రపోవడం, ఒత్తిడి లేకుండా ఉండటం. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం. పురుషుడు ఎంత చురుగ్గా ఉంటే.. అతని స్పెర్మ్ కౌంట్ అంత ఎక్కువగా ఉంటుంది. వైద్యుల అభిప్రాయం ప్రకారం మద్యం స్పెర్మ్ కౌంట్ కి అతి పెద్ద విలన్. అధికంగా మద్యం సేవించడం వల్ల స్పెర్మ్ కౌంట్ ఎక్కువగా దెబ్బతింటుంది. అయితే మద్యం తాగడం మాత్రమే కాదు అతిగా ధూమపానం చేయడం వల్ల కూడా స్పెర్మ్ కౌంట్ తగ్గుతుంది. చిప్స్ వంటి ఫాస్ట్ ఫుడ్ ను క్రమం తప్పకుండా తినేవారిలో వీర్యకణాల సంఖ్య వేగంగా తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు.

**లక్ష్మీదేవి అనుగ్రహం కావాలంటే వెంటనే ఈ అలవాట్లకు స్వస్తి చెప్పండి**

స్పెర్మ్ కౌంట్‌ను ఎలా నిర్వహించాలంటేఢ ఎ

ఉదయాన్నే నిద్ర లేచి తేలికపాటి వ్యాయామం చేయండి. రోజూ జిమ్‌కి వెళ్తే చాలా మంచిది. రోజంతా చురుకుగా, ప్రశాంతంగా గడపండి.

తినే ఆహారంలో పుష్కలంగా కూరగాయలు చేర్చుకోండి. రోజుకు కనీసం ఒక పండు తినండి. మీరు పుచ్చకాయ, ఆపిల్, జామ తినవచ్చు.

ఒత్తిడిని తగ్గించుకోండి. మొబైల్ వాడకాన్ని తగ్గించండి.

మానసికంగా ప్రశాంతంగా ఉండేలా పుస్తకాలు చదవండి . సినిమాలు చూడండి.

మరిన్ని లైఫ్ స్టైల్ న్యూస్ కోసం క్లిక్ చేయండి..

## రాగిజావ రోజూ తాగుతున్నారా లాభాలు సరే నష్టాలు తెలిస్తే..



ప్రతిరోజూ రాగిజావను తీసుకోవచ్చు. అయితే దీనికంటూ ఓ టైమ్ ఫిక్స్ చేసుకోవాలి. ఎప్పుడుపడితే అప్పుడు తాగటం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. రాగి జావను ఉదయం తీసుకుంటే చాలా మంచిది. కానీ రాత్రిపూట తీసుకోవడం మంచిది కాదని సూచిస్తున్నారు. అలాగే, మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు కూడా దీనికి దూరంగా ఉంటే మంచిదని అంటున్నారు. రోజూ రాగిజావ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది. మంచి పోషకాలను కలిగి ఉంటుంది. విటమిన్లు, మినరల్స్, కార్బోహైడ్రేట్‌లు, ఫైబర్‌లు, కొవ్వులు, ప్రొటీన్‌ల వంటి అన్ని అవసరమైన స్థూలపోషకాలను కలిగి ఉంటుంది. ప్రతిరోజూ రాగిజావను తీసుకోవచ్చు. అయితే దీనికంటూ ఓ టైమ్ ఫిక్స్ చేసుకోవాలి. ఎప్పుడుపడితే అప్పుడు తాగటం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. రాగి జావను ఉదయం తీసుకుంటే చాలా మంచిది. కానీ రాత్రిపూట తీసుకోవడం మంచిది కాదని సూచిస్తున్నారు. ఇక మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు రాగిజావకు దూరంగా ఉంటేనే మంచిది. బరువు పెరగాలనుకునేవారు రాగి జావను ఎక్కువగా తీసుకోవద్దు. కొంచెంగా తీసుకోవచ్చు. ఎందుకంటే రాగజావ వినియోగంతో బరువు తగ్గే అవకాశం ఉంటుంది. రాగి జావ అధిక వినియోగం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, డయేరియా వచ్చే అవకాశముంది. కొందరికి దీని వల్ల కొందరిలో అలర్జీ వంటివి కూడా రావొచ్చు. థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు రాగులు తినకపోవటం మంచిది. రాగిలో థైరాయిడ్ గ్రంథి సాధారణ పనితీరుకు ఆటంకం కలిగించే గోయిట్రోజెన్‌లతో నిండి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, రాగి జావ ఎక్కువగా తీసుకోవటం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, డయేరియా వంటి సమస్యలు వచ్చే అవకాశముందని చెబుతున్నారు. అలాగే, మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు కూడా దీనికి దూరంగా ఉంటే మంచిదని అంటున్నారు. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

## సమ్మర్ స్పెషల్.. మామిడి పళ్లతో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..



మామిడి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ప్రభావాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. చర్మ కణాలు దెబ్బతినకుండా నివారిస్తుంది. మామిడి పండ్లలో ఉండే ఫైబర్ కంటెంట్ మిమ్మల్ని ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయ పడుతుంది. అయితే, మామిడి పండ్లను ఎల్లప్పుడూ మితంగా తినాలి. పండ్లలో రారాజు మామిడి.. వేసవి కోసం అందరూ ఎదురు చూసేది మామిడి పండ్ల కోసమే అంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. సమ్మర్ స్పెషల్ మామిడి పండ్లు కేవలం రుచికరంగా ఉండటమే కాకుండా శరీరానికి కూడా అనేక ముఖ్యమైన పోషకాలను అందిస్తాయి. మామిడి పండ్ల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు. మామిడి పండ్లతో జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. మామిడి పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది ఉబ్బరం, మలబద్ధకం, అజీర్ణం వంటి జీర్ణ రుగ్మతల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మామిడి పండ్లు తినటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సీజన్ వ్యాధులు దరిచేరకుండా శరీరానికి మంచి ఇమ్యూనిటి పవర్‌లా పనిచేస్తుంది. మామిడి పండ్లలో ఉండే విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచి ఇన్ఫెక్షన్లను నివారిస్తాయి. గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. మామిడి పండ్లలో ఉండే పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రించడానికి మరియు ఆరోగ్యకరమైన హృదయనాళ వ్యవస్థకు తోడ్పడతాయి. అంతేకాదు.. మామిడి పండ్లలో విటమిన్ ఎ ఉంటుంది. ఇది కంటి చూపుకు మేలు చేస్తుంది. మంచి దృష్టికి విటమిన్ ఎ అవసరం. వయస్సు సంబంధిత కంటి వ్యాధులను నివారించడంలో ఇది ఎంతగానో సహాయపడుతుంది. మామిడి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ప్రభావాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. చర్మ కణాలు దెబ్బతినకుండా నివారిస్తుంది. మామిడి పండ్లలో ఉండే ఫైబర్ కంటెంట్ మిమ్మల్ని ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయ పడుతుంది. అయితే, మామిడి పండ్లను ఎల్లప్పుడూ మితంగా తినాలి. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

# దీనిని ఎడారి రాజు అని అంటారు.. ఎక్కడ దొరికినా వదిలిపెట్టకండి..

## ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో తెలుసా..







వేసవి కాలం వచ్చిందంటే చాలు దాహార్తిని తీర్చుకోవడానికి ఎక్కువగా పుచ్చకాయని తినడానికి ఇష్టపడతారు. ఈ పండు శరీరాన్ని చల్లబరుస్తుంది. శరీరంలోని నీటి లోపాన్ని నివారిస్తుంది. అయితే ఇప్పుడు పసుపు పుచ్చకాయ కూడా మార్కెట్లోకి వచ్చింది. దీనిని ప్రజలు చాలా ఇష్టపడుతున్నారు. ఈ పసుపు పుచ్చకాయ భారతదేశంలో ఎక్కడి నుంచి వచ్చింది? ఇది శరీరానికి ఎలాంటి ప్రయోజనాలను అందిస్తుందో తెలుసుకుందాం. వేసవి కాలం రాగానే మార్కెట్లో వివిధ రకాల జ్యుసి పండ్లు సందడి చేస్తాయి. అటువంటి పండ్లలో పుచ్చకాయ ఒకటి. ఇది అద్భుతమైనది రుచిని కలిగి ఉండడమే కాదు శరీరాన్ని చల్లబరచడానికి కూడా చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. 'పుచ్చకాయ' అనే పదం వినగానే మనకు ఎరుపు రంగు పండు గుర్తుకు వస్తుంది. అయితే అతి తక్కువ మందికి మాత్రమే ఎరుపు రంగు పుచ్చకాయ మాత్రమే కాదు పుచ్చకాయకు మరో రూపం కూడా ఉందని తెలుసు. అదే పసుపు పుచ్చకాయ.. ఇప్పుడిప్పుడే భారతదేశంలో క్రమంగా ప్రాచుర్యం పొందుతోంది. ఈ పుచ్చకాయ బయట నుంచి చూస్తే ఎర్రటి పుచ్చకాయలా కనిపిస్తుంది, కానీ లోపల దీని గుజ్జు పసుపు రంగులో ఉంటుంది. ఇది రుచిలో కూడా చాలా బాగుంటుంది.ట వేసవి కాలం రాగానే మార్కెట్లో వివిధ రకాల జ్యుసి పండ్లు సందడి చేస్తాయి. అటువంటి పండ్లలో పుచ్చకాయ ఒకటి. ఇది అద్భుతమైనది రుచిని కలిగి ఉండడమే కాదు శరీరాన్ని చల్లబరచడానికి కూడా చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. 'పుచ్చకాయ' అనే పదం వినగానే మనకు ఎరుపు రంగు పండు గుర్తుకు వస్తుంది. అయితే అతి తక్కువ మందికి మాత్రమే ఎరుపు రంగు పుచ్చకాయ మాత్రమే కాదు పుచ్చకాయకు మరో రూపం కూడా ఉందని తెలుసు. అదే పసుపు పుచ్చకాయ.. ఇప్పుడిప్పుడే భారతదేశంలో క్రమంగా ప్రాచుర్యం పొందుతోంది. ఈ పుచ్చకాయ బయట నుంచి చూస్తే ఎర్రటి పుచ్చకాయలా కనిపిస్తుంది, కానీ లోపల దీని గుజ్జు పసుపు రంగులో ఉంటుంది. ఇది రుచిలో కూడా చాలా బాగుంటుంది.

1 / 9

గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలోని చాలా మంది రైతులు పసుపు పుచ్చకాయ సాగు వైపు మొగ్గు చూపుతున్నారు, ఎందుకంటే భారతీయులు దీనిని చాలా ఇష్టపడుతున్నారు. దీనితో పాటు, దీని ఆరోగ్య ప్రయోజనాలు కూడా అద్భుతమైనవి. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడమే కాదు అనేక పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. పసుపు పుచ్చకాయ భారతదేశానికి ఎక్కడి నుంచి వచ్చింది, దానిని ఎలా పండిస్తారు. దీనిని తినడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం.. గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలోని చాలా మంది రైతులు పసుపు పుచ్చకాయ సాగు వైపు మొగ్గు చూపుతున్నారు, ఎందుకంటే భారతీయులు దీనిని చాలా ఇష్టపడుతున్నారు. దీనితో పాటు, దీని ఆరోగ్య ప్రయోజనాలు కూడా అద్భుతమైనవి. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడమే కాదు అనేక పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. పసుపు పుచ్చకాయ భారతదేశానికి ఎక్కడి నుంచి వచ్చింది, దానిని ఎలా పండిస్తారు. దీనిని తినడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం..

2 / 9

భారతదేశంలో పసుపు పుచ్చకాయ ఎక్కడి నుంచి వచ్చిందంటే.. పసుపు పుచ్చకాయ జన్మ స్థలం ఆఫ్రికా. అక్కడ ఎరుపు రంగు పుచ్చకాయ ఎంత సహజంగా ఉంటుందో.. పసుపు రంగు పుచ్చకాయ కూడా అంతే సహజంగా ఉంటుంది. ఈ పుచ్చకాయను కొన్ని సంవత్సరాల క్రితం భారతదేశానికి దిగుమతి చేసుకుంది. ఇప్పుడు దేశంలోని కొన్ని ప్రాంతాలలో పండిస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కొంతమంది రైతులు దీనిని పండించి మార్కెట్కు



తీసుకువస్తున్నారు. ఇది ఎక్కువగా ఎడారి ప్రాంతాలలో సాగు చేయబడుతుంది. అందుకే దీనిని ఎడారి రాజు అని కూడా పిలుస్తారు. భారతదేశంలో పసుపు పుచ్చకాయ ఎక్కడి నుంచి వచ్చిందంటే.. పసుపు పుచ్చకాయ జన్మ స్థలం ఆఫ్రికా. అక్కడ ఎరుపు రంగు పుచ్చకాయ ఎంత సహజంగా ఉంటుందో.. పసుపు రంగు పుచ్చకాయ కూడా అంతే సహజంగా ఉంటుంది. ఈ పుచ్చకాయను కొన్ని సంవత్సరాల క్రితం భారతదేశానికి దిగుమతి చేసుకుంది. ఇప్పుడు దేశంలోని కొన్ని ప్రాంతాలలో పండిస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కొంతమంది రైతులు దీనిని పండించి మార్కెట్‌కు తీసుకువస్తున్నారు. ఇది ఎక్కువగా ఎడారి ప్రాంతాలలో సాగు చేయబడుతుంది. అందుకే దీనిని ఎడారి రాజు అని కూడా పిలుస్తారు.

3 / 9

సమృద్ధిగా యాంటీఆక్సిడెంట్లు: పసుపు పుచ్చకాయలో బీటా-కెరోటిన్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. ఈ మూలకం కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వయస్సు పెరిగే కొద్దీ కళ్ళు బలహీనపడకుండా నిరోధిస్తుంది. ఇది చర్మ కణాలను మరమ్మతు చేయడం, ముడతలను తగ్గించడం ద్వారా చర్మాన్ని ప్రకాశవంతంగా, యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది. సమృద్ధిగా యాంటీఆక్సిడెంట్లు: పసుపు పుచ్చకాయలో బీటా-కెరోటిన్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. ఈ మూలకం కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వయస్సు పెరిగే కొద్దీ కళ్ళు బలహీనపడకుండా నిరోధిస్తుంది. ఇది చర్మ కణాలను మరమ్మతు చేయడం, ముడతలను తగ్గించడం ద్వారా చర్మాన్ని ప్రకాశవంతంగా, యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది.

4 / 9

శరీరానికి చల్లదనం, హైడ్రేషన్ అందిస్తుంది: వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరగడం ప్రారంభమవుతుంది. చెమట రూపంలో శరీరం నీరు కోల్పోతుంది. పసుపు పుచ్చకాయలో 90-92% నీరు ఉంటుంది. దీని కారణంగా ఇది శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. నిర్జలీకరణాన్ని నివారిస్తుంది. ఎండలో బయట పనిచేసే వారికి లేదా విపరీతమైన వేడితో ఇబ్బంది పడే వారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. శరీరానికి చల్లదనం, హైడ్రేషన్ అందిస్తుంది: వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరగడం ప్రారంభమవుతుంది. చెమట రూపంలో శరీరం నీరు కోల్పోతుంది. పసుపు పుచ్చకాయలో 90-92% నీరు ఉంటుంది. దీని కారణంగా ఇది శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. నిర్జలీకరణాన్ని నివారిస్తుంది. ఎండలో బయట పనిచేసే వారికి లేదా విపరీతమైన వేడితో ఇబ్బంది పడే వారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

5 / 9

జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది: పసుపు పుచ్చకాయలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది మలబద్ధకం సమస్యను తొలగిస్తుంది. కడుపును శుభ్రంగా



ఉంచడంలో సహాయపడుతుంది. అదనంగా ఇది తేలికగా, సులభంగా జీర్ణమవుతుంది. ఇది కడుపు నిండుగా ఉంచుతుంది. గ్యాస్ లేదా అజీర్ణం సమస్య ఉండదు. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది: పసుపు పుచ్చకాయలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది మలబద్ధకం సమస్యను తొలగిస్తుంది. కడుపును శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. అదనంగా ఇది తేలికగా, సులభంగా జీర్ణమవుతుంది. ఇది కడుపు నిండుగా ఉంచుతుంది. గ్యాస్ లేదా అజీర్ణం సమస్య ఉండదు.

6 / 9

బరువు తగ్గడంలో సహాయం: బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి పసుపు పుచ్చకాయ మంచి ఎంపిక. ఇందులో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే కడుపు త్వరగా నిండిపోతుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది. తద్వారా తరచుగా తినే కోరికను నియంత్రించుకోవచ్చు. అంతే కాదు ఇది శరీరానికి అవసరమైన పోషణను కూడా అందిస్తుంది. బరువు తగ్గడంలో సహాయం: బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి పసుపు పుచ్చకాయ మంచి ఎంపిక. ఇందులో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే కడుపు త్వరగా నిండిపోతుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది. తద్వారా తరచుగా తినే కోరికను నియంత్రించుకోవచ్చు. అంతే కాదు ఇది శరీరానికి అవసరమైన పోషణను కూడా అందిస్తుంది.

7 / 9

రోగనిరోధక శక్తిని ఇస్తుంది: పసుపు పుచ్చకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ మంచి మొత్తంలో ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది జలుబు, దగ్గు వంటి సాధారణ వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. రోగనిరోధక శక్తిని ఇస్తుంది: పసుపు పుచ్చకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ మంచి మొత్తంలో ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది జలుబు, దగ్గు వంటి సాధారణ వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది.

8 / 9

గుండెకు ప్రయోజనం, రక్తపోటు నియంత్రణ: ఈ పసుపు రంగు పుచ్చకాయలో సిట్రులైన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది రక్త నాళాల పని తీరుని మెరుగు పరిచి రక్తపోటును నియంత్రిస్తుంది. అలాగే ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుండెకు ప్రయోజనం, రక్తపోటు నియంత్రణ: ఈ పసుపు రంగు పుచ్చకాయలో సిట్రులైన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది రక్త నాళాల పని తీరుని మెరుగు పరిచి రక్తపోటును నియంత్రిస్తుంది. అలాగే ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

## ముఖానికి బాదం నూనె రాసుకుంటున్నారా..? అయితే, ఈ విషయాలు తెలుసుకోండి



బాదం నూనె స్నానం చేయడానికి ముందు శరీరానికి రాసుకొని బాగా మర్దన చేసుకోవటం వల్ల చర్మానికి మంచి నిగారింపు వస్తుందని చెబుతున్నారు. అయితే, ఇన్ని లాభాలున్న బాదం ఆయిల్ ముఖానికి అప్లై చేయటం వల్ల కొందరిలో కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం... బాదం పప్పు ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో అందరికి తెలుసు. అలాగే, బాదం నూనెలో కూడా అందం, ఆరోగ్యానికి మేలు చేసే గుణాలెన్నో ఉన్నాయంటున్నారు నిపుణులు. బాదంలో విటమిన్లు, పోషకాలు చర్మ సమస్యల్ని దూరం చేయడంలో సమర్థంగా పనిచేస్తాయని చెబుతున్నారు. బాదం నూనెతో జుట్టు చివర్లు చిట్లడం, పొడిబారడం వంటి సమస్యలు దరి చేరకుండా ఉంటాయి. బాదం నూనె స్నానం చేయడానికి ముందు శరీరానికి రాసుకొని బాగా మర్దన చేసుకోవటం వల్ల చర్మానికి మంచి నిగారింపు వస్తుందని చెబుతున్నారు. అయితే, ఇన్ని లాభాలున్న బాదం ఆయిల్ ముఖానికి అప్లై చేయటం వల్ల కొందరిలో కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం బాదం నూనె ముఖానికి రాస్తే స్కిన్ డ్యామేజ్ అయ్యే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బాదం నూనెలోని కొన్ని అంశాలు చర్మంలో దురద, మంటను కలిగిస్తాయని చెబుతున్నారు. ఆయిలీ స్కిన్ ఉన్నవారు బాదం నూనె ముఖానికి రాస్తే మొటిమలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. కొంతమందికి బాదం అలెర్జీని కలిగిస్తుంది. నూనె రాస్తే చర్మం ఎర్రబడుతుంది, దురద, వాపు వస్తుంది. బాదం నూనె ముఖానికి రాయటం వల్ల ముఖం జిడ్డుగా అనిపిస్తుంది. దీనివల్ల ముఖం అందంగా కనిపించదు. ఆయిలీగా ఉంటుంది. అలాగే బాదం నూనె ముఖానికి రాసి ఎండలోకి వెళితే చర్మం రంగు మారుతుంది. చర్మం రంగు సరిగ్గా ఉండదు. అలోవెరా ఇలా రాస్తే, ముఖం మెరుస్తూ కనపడుతుంది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

## పరగడుపున మునగాకు నీటిని తాగితే ఊహించని ప్రయోజనాలు మీ సొంతం



మునగాకు లో విటమిన్లు ఎ, సి, ఇ, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. మునగాకు నీళ్ళు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. విటమిన్ సి సమృద్ధిగా ఉండే మునగాకు నీళ్ళు జలుబు, దగ్గు, జ్వరం నుండి ఉపశమనం కలిగిస్తుంది. మునగాకు నీళ్ళు తాగడం వల్ల జీవక్రియ పెరిగి, ఆకలి తగ్గి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మునగ చెట్టులో ఎవరూ ఊహించని ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందుకే ఆయుర్వేదంలో మునగాను అనేక చికిత్సలకు ఔషధంగా ఉపయోగిస్తుంటారు. ఒక్కమాటలో చెప్పాలంటే.. మునగను పోషకాహార శక్తి కేంద్రంగా చెబుతారు.మునగాకు, కాయల వాడకంతో రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బరువును నియంత్రిస్తుంది. పోషకాలతో నిండిన మునగాకు నీళ్ళు రోజు తాగడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం.. మునగాకు లో విటమిన్లు ఎ, సి, ఇ, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. మునగాకు నీళ్ళు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. విటమిన్ సి సమృద్ధిగా ఉండే మునగాకు నీళ్ళు జలుబు, దగ్గు, జ్వరం నుండి ఉపశమనం కలిగిస్తుంది. మునగాకు నీళ్ళు తాగడం వల్ల జీవక్రియ పెరిగి, ఆకలి తగ్గి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మలబద్ధకం, విరేచనాలు, గ్యాస్ వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో మునగాకు నీళ్ళు సహాయపడుతాయి. మునగాకు నీళ్ళలో ఐసోథియోసైనేట్లు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. పాలీఫెనాల్, టానిన్లు, సాపోనిన్లు వంటివి మునగాకులో ఉంటాయి. రక్తపోటును తగ్గించడంలో సహాయపడే సమ్మేళనాలు మునగాకులో ఉంటాయి.

## ఎప్పుడు పడితే అప్పుడు పెరుగు తింటే ఏం జరుగుతుంది ఈ విషయం తెలియకపోతే ప్రమాదమే



వ్యాయామం వల్ల అధికంగా చెమట పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వెంటనే పెరుగు తింటే జలుబు, దగ్గు వంటి సమస్యలు వస్తాయి. ఉదయాన్నే ఓ కప్పు పెరుగు తింటే మెటబాలిజం పెరుగుతుంది. ఎనర్జీగా ఉంటారు. పెరుగులోని ప్రోబయోటిక్స్ జీర్ణశక్తిని పెంచి గట్ హెల్త్‌ని కాపాడుతుంది. ఇందుకోసం హోల్ గ్రెయిన్స్, సెరల్స్‌తో కలిపి తీసుకోవచ్చు. అయితే, పెరుగును ఎప్పుడు పడితే అప్పుడు తింటే జలుబు, ఇతర అనారోగ్య సమస్యలు వస్తాయి. పెరుగు చల్లని గుణం కలిగి ఉండటం వల్ల, దానిని ఉదయం లేదా మధ్యాహ్నం భోజనంలో తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఉదయం భోజనంలో పెరుగు తీసుకుంటే జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుది. ముఖ్యంగా శరీరంలో వేడి ప్రభావం తగ్గుతుంది. మధ్యాహ్నం పెరుగు తీసుకుంటే శరీరం చల్లగా ఉంటుంది. ముఖ్యంగా వేసవి వేడి నుండి శరీరాన్ని రక్షిస్తుంది. ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. రాత్రి పెరుగు తింటే దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తాయి. జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. దీనివల్ల పెరుగు జీర్ణం కావడం కష్టం అవుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో పెరుగు తింటే జీర్ణ సమస్యలు వస్తాయి. దీనివల్ల గ్యాస్, ఆమ్లత వంటి సమస్యలు వస్తాయి. వ్యాయామం వల్ల అధికంగా చెమట పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వెంటనే పెరుగు తింటే జలుబు, దగ్గు వంటి సమస్యలు వస్తాయి. ఉదయాన్నే ఓ కప్పు పెరుగు తింటే మెటబాలిజం పెరుగుతుంది. ఎనర్జీగా ఉంటారు. పెరుగులోని ప్రోబయోటిక్స్ జీర్ణశక్తిని పెంచి గట్ హెల్త్‌ని కాపాడుతుంది. ఇందుకోసం హోల్ గ్రెయిన్స్, సెరల్స్‌తో కలిపి తీసుకోవచ్చు. అయితే, లాక్టోస్ అసహనం ఉన్న వారు నైట్ టైం పెరుగును అస్సలు తినకపోవడమే మంచిది. ఒక వేల ఇలాంటి వారు రాత్రిపూట పెరుగును తింటే కడుపు ఉబ్బరం, గ్యాస్, విరేచనాలు వంటి జీర్ణ సమస్యలను ఎదుర్కొవాల్సి వస్తుంది. లాక్టోస్ అసహనం ఉన్నవారు రాత్రిపూట పెరుగు తినకపోవడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

# బన్నీ అట్లీ.. త్రివిక్రమ్ కు కూడా లాభమే..



పుష్ప 2తో బన్నీ కెరీర్ లో తిరుగులేని విజయాన్ని అందుకున్నాడు. ప్రపంచవ్యాప్తంగా రూ. 1800 కోట్ల గ్రాస్ వసూళ్లతో ఇండియన్ సినిమా హిస్టరీలోనే గొప్ప విజయాల్లో ఒకటిగా నిలిచింది. అలాంటి హైప్ ఉన్న సమయంలోనే బన్నీ తదుపరి ప్రాజెక్టు లపై అంతా ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో తమిళ మాస్ డైరెక్టర్ అట్లీతో బన్నీ చేస్తున్న సినిమా పాన్ వరల్డ్ స్థాయిలో ఉంటుందని ఇప్పటికే నిర్మాతలు క్లారిటీ ఇచ్చారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ఇప్పటికే ముంబైలో పూజా కార్యక్రమాలు పూర్త య్యాయి. అట్లీ - బన్నీ కాంబినేషన్ మీద ప్రేక్షకు ల్లోనే కాదు, ఇండస్ట్రీలో కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. అట్లీ గత సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాలు సాధించినవే. 'జవాన్'తో బాలీవుడ్ లో కొత్త రికార్డులు సృష్టించిన ఆయన, ఇప్పుడు బన్నీని అంతకుమించి రేంజ్ లో ప్రెజెంట్ చేయాలనే ఆలోచనలో ఉన్నాడు. అట్లీ బన్నీకి కథ వివరించేటప్పుడే ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.1500 కోట్లకు పైగా గ్రాస్ సాధించేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. దాంతో బన్నీ కూడా పూర్తి స్థాయిలో టైమ్ కేటాయిం చేందుకు సిద్ధమయ్యాడు. ఇది వాస్తవానికి త్రివిక్రమ్ ప్రాజెక్ట్ కు వచ్చిన బ్రేక్. బన్నీ మొదటగా త్రివిక్రమ్ సినిమా చేయాలనే ప్లాన్ లో ఉన్నాడు. కథ కూడా ఓకే అయ్యింది. కానీ అట్లీ విజన్ చూసిన తరువాత బన్నీ యూ టర్న్ తీసుకున్నాడు. మొదట 8 నెలల్లో పూర్తయ్యే ప్రాజెక్ట్ అనుకున్నా.. ఇప్పుడు ఏడాది నుంచి రెండేళ్ళ వరకూ టైమ్ పట్టేలా ప్లాన్ మారింది. హై టెక్నికల్ విజువల్స్, గ్రాఫిక్స్ కావడంతో ఈ సినిమా పాన్ వరల్డ్ స్కేల్ లో తెరకెక్కనుంది. ఈ పరిణామాల వలన త్రివిక్రమ్ సినిమాను తాత్కాలికంగా పక్కన పెట్టాల్సి వచ్చింది. అయితే ఇది త్రివిక్రమ్ కు కూడా లాభమే అవుతుందని విశ్లేషకులు అంటున్నారు. ఎందుకంటే బన్నీ అట్లీ సినిమా తర్వాత ఇంకొక రేంజ్ లో క్రేజ్ పెరుగుతుంది. అప్పుడు త్రివిక్రమ్ బన్నీ కాంబోకి మార్కెట్ మరింత భారీగా మారుతుంది. ఈ గ్యాప్ లో త్రివిక్రమ్ మరో హీరోతో ప్రాజెక్ట్ చేయవచ్చు. అదే సమయంలో బన్నీ కోసం రాసిన కథను ఇంకా మెరుగ్గా మలుచుకునే అవకాశం కూడా ఉంటుంది. ఈ పరిస్థితుల్లో బన్నీ ప్రాజెక్టులపై మరిన్ని అంచనాలు పెరిగాయి. ఒకవైపు బన్నీ మేకోవర్, మరోవైపు అట్లీ మాస్ టచ్.. ఈ రెండూ కలిస్తే పాన్ వరల్డ్ మార్కెట్ లో బన్నీ బ్రాండ్ ఇంకొక లెవెల్ కు వెళ్లే ఛాన్స్ ఉంది. ఈ సినిమా ప్రారంభోత్సవంలో పాల్గొన్న పలువురు టెక్నీషియన్స్ హాలీవుడ్ స్థాయిలో సినిమా వస్తుందని చెప్పడం విశేషం. బన్నీ అట్లీ కాంబో ఎంత క్లిక్ అవుతుందో చూడాల్సి ఉంది కానీ, త్రివిక్రమ్ మాత్రం ఈ గ్యాప్‌ను మంచి అవకాశంగా మార్చుకుంటే వచ్చే సినిమా భారీగా హిట్టవ్వడం ఖాయం.




# పవన్ కోసం హాలీవుడ్ స్టార్‌ని దించేస్తున్నారు!

పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న మరో క్రేజీ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్ - ఓజీ - . సాహో ఫేమ్ సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. గత కొంత కాలంగా ఈ మూవీ షూటింగ్ వాయిదా పడుతూ వస్తోంది. పవన్ కల్యాణ్ ఏపీ రాజకీ యాల్లో బిజీగా ఉండటం, ప్రభుత్వంలో డిప్యూటీ పసీఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తుండటంతో ఆయనకు ఖాళీ టైమ్ లభించడం లేదు. దీంతో అంగీకరించిన సినిమాల షూటింగ్‌లు నిరవధికంగా వాయిదా పడుతూ వస్తున్నాయి. ఇదే కారణం వల్ల షూటింగ్ వాయిదా పడుతూ వస్తున్న - హరి హర వీరమల్లు - షూటింగ్ మళ్లీ మొదలు కావడం తెలిసిందే. ఇదే తరహాలో సుజీత్ తెరకెక్కిస్తున్న - ఓజీ - షూటింగ్ కూడా తిరిగి ప్రారంభం కాబోతోంది. ఇందులో పవన్ కల్యాణ్ పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో గ్యాంగ్‌స్టర్‌గా కనిపించ బోతున్నారు. ఈ మూవీ ప్రకటించిన దగ్గరి నుంచి అటు ప్రేక్షకుల్లోనూ, ఇటు అభిమానుల్లోనూ ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే చాలా రోజులుగా ఈ ప్రాజెక్ట్ షూటింగ్ ఆగిపోవడంతో ఫ్యాన్స్ తీవ్ర నిరాశకు గురయ్యారు. ఇక ఈ ప్రాజెక్ట్ ఆగినట్టేనా అని ఫీలయ్యారు. అయితే వారి ఎదురుచూపులకు తెరదించుతూ టీమ్ గుడ్ న్యూస్ చెప్పింది. - మళ్లీ మొదలైంది.

ఈ సారి ముగిద్దాం - అంటూ త్వరలోనే షూటింగ్ పూర్తి చేస్తామని హింట్ ఇచ్చారు. దీంతో ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. ఇదిలా ఉంటే ఈ మూవీకి సంబంధించిన కీలక అప్ డేట్ ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. ఓ హాలీవుడ్ స్టార్ ఈ మూవీలో భాగం కాబోతున్నాడు. కిల్ బిల్, గాడ్జిల్లా ఫైనల్ వార్స్ వంటి సినిమాల్లో నటించిన జపాన్ నటుడు కజుకి కిటముర - ఓజీ - లో నటిస్తున్నట్టుగా తెలుస్తోంది. ఓ కీలక పాత్రలో కజుకి కిటముర కనిపించనున్నారని ఇన్ సైడ్ టాక్. ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఇమ్రాన్ హష్మీ, శ్రియారెడ్డి, ప్రకాష్‌రాజ్, అభిమన్యు సింగ్‌కీలక పాత్రల్లో హష్మీ, నటిస్తున్నారు. వీరికి తోడు జపాన్‌నటుడు కజుకి కిటముర కూడా ఈ ప్రాజెక్ట్‌లో చేరడంతో ఓజీ పై క్రేజ్ మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే ఓటీటీ రైట్స్‌ని భారీ మొత్తానికి నెట్‌ఫ్లిక్స్ దక్కించుకున్న

ఈ మూవీని పాన్ ఇండియా వైడ్‌గా తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో భారీ స్థాయిలో రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.




# నో పబ్లిసిటీ ఆ లెక్కలేంటీ లాలిటన్?



ఒక సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలన్నా, దాన్ని వారు ఆదరించాలన్నా ప్రధానంగా పబ్లిసిటీ కీ రోల్ పోషిస్తుంటుంది. దీని కోసం భారీ చిత్రాల నిర్మాతలతో పాటు చిన్న సినిమాల మేకర్స్ కూడా పబ్లిసిటీకి భారీ ప్రాధాన్యతనిచ్చి భారీగా ఖర్చు చేస్తుంటారు. ఫలితంగా సినిమా ప్రేక్షకులకు అనుకున్న స్థాయిలో రీచ్ అయి సినిమా ఆశించిన విధంగా వసూళ్లని రాబడుతూ ఉంటుంది. అయితే మలయాళ సూపర్ స్టార్, ఆయనతో సినిమాలు చేస్తున్న వారు మాత్రం ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ఆయనే మోహన్‌లాల్. విభిన్నమైన క్రైమ్ థ్రిల్లర్స్, యాక్షన్ ఎంటర్ టైనర్స్, ఫ్యామిలీ మూవీస్‌తో మలయాళ సూపర్‌స్టార్‌గా తిరుగులేని గుర్తింపుని సొంతం చేసుకున్న మోహన్ లాల్ ఇటీవల రెండు సినిమాలు చేశారు. ఒకటి భారీ బడ్జెట్‌తో నిర్మించిన - ఎంపూరన్ 2 - . మరొకటి నూతన నిర్మాణ సంస్థ నిర్మించిన - తుడరుమ్ -%. ఇక ఇందులో - ఎంపురాన్ 2 - ని రూ.150 కోట్లకుపై బడ్జెట్‌తో నిర్మిస్తే.. - తుడరుమ్ - %కేవలం 28 కోట్లతో నిర్మించారు. ఈ రెండు ఇటీవల విడుదలై మలయాళంతో పాటు తెలుగులోనూ భారీ విజయాల్ని సొంతం చేసుకున్నాయి. అయితే %-%ఎంపురాన్ 2 - కోసం భారీ స్థాయిలో పబ్లిసిటీ చేశారు. ఇందు కోసం భారీగా ఖర్చు చేశారు. ఫలితంగా ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రూ.200 కోట్లకు మించి వసూళ్లని రాబట్టింది. మలయాళ ఇండస్ట్రీలో ఈ స్థాయి వసూళ్లని రాబట్టిన సినిమాగా నిలిచి మోహన్‌లాల్ కెరీర్‌లోనే అత్యధికవసూళ్లని రాబట్టిన సినిమాగా సరికొత్త రికార్డుని సొంతం చేసుకుంది. దీనికి భిన్నంగా విడుదలైన మూవీ - తుడరుమ్%-%. దీనికి - ఎంపురాన్ 2 - తరహాలో మేకర్స్ ఎలాంటి పబ్లిసిటీ చేయలేదు. మోహన్ లాల్ కేవలం రెండు మూడు ఛానల్స్‌కు ఇంటర్వ్యూలు ఇచ్చాడు అంతే. కేవలం మౌత్ టాక్‌తో ఈ సినిమా ఎవరూ ఊహించని మ్యాజిక్ ఫిగర్‌ని చేరుకుని ట్రేడ్ వర్గాలతో పాటు మేకర్స్‌ని సైతం ఆశ్చర్యానికి గురి చేసింది. ఎలాంటి హడావిడి లేకుండా సైలెంట్‌గా విడుదలైన ఈ మూవీ రికార్డు స్థాయిలో వసూళ్లని రాబట్టి ట్రేడ్ వర్గాలని విస్మయానికి గురి చేసింది. ఇప్పటి వరకు ఈ సినిమా ఎలాంటి పబ్లిసిటీ లేకుండానే రూ.200 కోట్ల మార్కుని రీచ్ కావడం విశేషం. వరుసగా రెండు సినిమాలు రూ.200 కోట్లు రాబట్టడంతో మోహన్ లాల్ తన పారితోషికాన్ని పెంచేశారట. సినిమాకు గతంలో రూ.5. నుంచి 6 కోట్లు మాత్రమే తీసుకునే ఆయన ఈ రెండు సినిమాల వసూళ్లతో తన పారితోషికాన్ని ఇక నుంచి రూ.20 కోట్లకు పెంచేశారట. అంతే కాకుండా గల్ఫ్ ఓవర్సీస్ రైట్స్ కూడా అడుగుతున్నారట. దీంతో ఈ లెక్కలేంటీ లాలిటన్ అని మలయాళ ప్రొడ్యూసర్లు వాపోతున్నారట.

## మడత పడిన నడుముతో దేవియాని

## గ్లామర్ ట్రీట్ ఎక్స్‌ప్రెషన్స్, ఆ అటిట్యూడ్



ఇన్‌స్టాగ్రామ్‌లో సోషల్ మీడియా యాక్టివిటీతో ఎప్పుడూ ఫోకస్‌లో ఉండే నార్త్ బ్యూటీ దేవియాని శర్మ తాజాగా షేర్ చేసిన గ్లామర్ ఫొటోలు ఇప్పుడు తెగ వైరల్ అవుతున్నాయి. ఆమె ఫాలోవర్లకు అందించిన ఈ లుక్‌కు నెటిజన్లు ఫిదా అయిపోయారు. ఎర్ర రంగు బ్లౌజ్, ఆకుపచ్చ చీరతో సంప్రదాయ దుస్తుల్లో కనిపించిన దేవియాని తన గ్లామర్ లుక్‌తో ఫోటోషూట్‌కి కొత్త డెఫినిషన్ ఇచ్చింది. ఎక్స్‌ప్రెషన్స్, ఆ అటిట్యూడ్ చూస్తుంటే అందరి ఫోకస్ ఆమెపై యూ టర్న్ తీసుకోకుండా ఉండదు. ఫొటోలు చూసిన నెటిజన్లు 'ఫైర్' కామెంట్లతో ఫుల్ ట్రెండ్‌లోకి తీసుకొస్తున్నారు. దేవియాని శర్మ మొదటగా యూట్యూబ్ వెబ్ సిరీస్‌లతో వెలుగులోకి వచ్చారు. 'సేవ్ ది టైగర్స్', 'షైతాన్', వంటి వెబ్ కంటెంట్ ప్రాజెక్టుల్లో ఆమె నటనకు మంచి గుర్తింపు వచ్చింది. ముఖ్యంగా షైతాన్ సిరీస్‌లో ఆమె పోషించిన ఇంటెన్స్ క్యారెక్టర్‌కు సంబంధించిన లుక్స్, యాక్షన్ సీన్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. దేవియాని ఏ





పాత్రలోనైనా ఒదిగిపోయే నైపుణ్యం ఉండటంతో ఆమెకు వరుసగా అవకాశాలు వచ్చాయి. వెబ్ సిరీస్‌లతో పాటు సినిమాలపై కూడా ఫోకస్ పెడుతున్న దేవియాని త్వరలో టాలీవుడ్‌లో ఒక మంచి పాత్రతో రాబోతున్నట్లు సమాచారం. తెలుగులో ఆమెకు పూర్తి స్థాయి గ్లామర్ రోల్స్‌తో పాటు పెర్ఫార్మెన్స్‌ను హైలైట్ చేసే పాత్రలపై ఆసక్తి ఉంది. ఈ మధ్య వచ్చిన ఓ ఫోటోషూట్‌లో కూడా ఆమె స్టన్నింగ్‌గా కనిపించడం చూస్తే, స్టార్ ఇమేజ్ కోసం ఎలా ప్లాన్ చేసుకుంటున్నదో అర్థమవుతోంది. ఇటీవల ఆమె పుట్టిన రోజు సందర్భంగా చాలా సెలబ్రిటీలు, ఫ్యాన్స్ సోషల్ మీడియాలో విషెస్ చెబుతుండగా, ఆమె పోస్ట్ చేసిన స్టైలిష్ లుక్స్‌కి హృదయాలే పెట్టేశారు. దేవియాని సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉండే బ్యూటీ. ఇన్‌స్టా రీల్స్, ట్రెండింగ్ ఫోటోషూట్లతో ఫాలోయింగ్ పెంచుకుంటూ కెరీర్ పరంగానూ ముందుకు సాగుతోంది.

# స్టార్ హీరోల రిలీజులు గందరగోళంలో!



ఇదే ఏడాది పక్కాగా రిలీజ్ అవ్వాల్సిన స్టార్ హీరోల సినిమాలు చాలా ఉన్నాయి. కానీ వాటి రిలీజ్ లోనే క్లారిటీ లోపిస్తుంది. ఏ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. భారీ అంచనా లున్న సినిమా రిలీజ్ లపై స్పష్టత లేకపోవడంతో టైర్ -2, టైర్ -3 హీరోల చిత్రాలు ఎప్పుడు రిలీజ్ చేసుకోవాలో వాళ్లకు అర్థం కాని పరిస్థితి ఏర్పడింది.

ఓసారి ఆ వివరాల్లోకి వెళ్తే మెగాస్టార్ చిరంజీవి నటిస్తోన్న -ం విశ్వంభర - జనవరిలో రిలీజ్ అనుకున్నారు. కానీ రిలీజ్ అవ్వలేదు. వాయిదాకి ఎన్నో కారణాలు తెరపైకి వచ్చాయి. చివరిగా తేలింది ఏంటంటే? సీజీ వర్క్ ఎక్కువగా ఉండటంతో అనుకున్న టైమ్ లో ఆ పనులు పూర్తికాక వాయిదా వేసారు. ఇప్పటికీ సీజీ జరుగుతూనే ఉంది. జనవరి తర్వాత మార్చి, ఏప్రిల్ రిలీ అవుతుందన్నారు. అదీ జరగలేదు. కొత్తగా జూన్, ఆగస్టు...అక్టోబర్ అంటూ ప్రచారం మొదలైంది. ప్రభాస్ హీరోగా నటిస్తోన్న రాజాసాబ్ పరిస్థితి ఇంతే. అదిగో రిలీజ్...

ఇదిగో రిలీజ్ అనే ప్రచారం తప్ప రిలీజ్ అవ్వడం జరగలేదు. ఆ సినిమా ఏ స్టేజ్ లో ఉందో? ఎలాంటి అప్ డేట్ లేదు. అలాగే యంగ్ హీరో తేజ సజ్జా %-% మిరాయ్ - కూడా రిలీజ్ తేది రివీల్ చేయలేదు. సినిమాకి సంబంధించి అప్ డేట్ కూడా లేదు. ఇంకా అనుష్క ప్రధాన పాత్రతోన్న %-%ఘాటీలో తెరకెక్కు%-% రిలీజ్ పై స్పష్టత లేదు. చిత్రీకరణ పూర్తయిన యూనిట్ అంతా కామ్ గా ఉంది. దీంతో బ్యాకెండ్ లో ఏం జరుగుతుందో తెలియ లేదు.

అలాగే మాస్ రాజా రవితేజ %-%మాస్ జాతర - మేకర్స్ కూడా సైలెంట్ గానే ఉన్నారు. రిలీజ్ విషయంలో క్లారిటీ ఇవ్వడం లేదు. ఈ సినిమాల రిలీజ్ లపై ఓ క్లారిటీ వస్తే తదుపరి సినిమాలు ఎప్పుడు? రిలీజ్ డేట్లు వేసుకోవడానికి అవకాశం ఉంటుంది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332